RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 309 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 26, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## పెరుగుతున్న కరోనా కేసులు



- ఒక్కరోజే ఆరుగురు మృతి చెందినట్లు ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి25(ప్రజామంటలు): దేశంలో కరోనా కేసుల పెరుగుదలతో మళ్లీ ఆందోళన మొదలైంది. కొత్తగా 1,590 కేసులు నమోదు కాగా.. మొత్తం కేసుల సంఖ్య 8,601కి చేరుకుంది. గడిచిన 146 రోజుల్లో నమోదైన కేసుల్లో ఇవే అత్యధికమని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

మిగతా... 2లో

# జైలుకు రాహుల్..!?

- ఇందిర అడుగుజాడల్లో రాహుల్
- జైలుకు వెళ్లడం ద్వారా సానుభూతికి యత్నం
- రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ ఎంపిల రాజీనామా యోచన?
- రాజకీయ ప్రత్యామ్నాయాలపై చర్చిస్తున్న కాంగ్రెస్ అగ్రనేతలు



న్యూఢిల్లీ,మార్చి25(ప్రజామంటలు): ఇందిర అడుగజాడల్లో రాహుల్ రాజకీయ సోపానం నిర్మించుకోవాలని చూస్తున్నారు. జైలుకు వెళ్లడం ద్వారా సానుభూతికి యత్నం చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. అలాగే రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ ఎంపిల రాజీనామా యోచనలో కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఏది చేస్తే లాభమో అన్న తీరులో రాజకీయ ప్రత్యామ్నాయాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇందిరాగాంధీ ఆదర్శంగా రాహుల్ గాంధీ అడుగులు వేస్తున్నారు. 1977 లో అనర్హత వేటు పడినప్పుడు కొద్ది రోజులపాటు ఇందిరమ్మ జైల్లో ఉన్నారు. దీంతో ఆమెకు ప్రజల్లో భారీగా ఇమేజ్ పెరిగింది. ఇదే తరహాలో ఇప్పుడు తన రాజకీయ జీవితాన్ని మలచుకోవాలని యోచిస్తున్నారు. అలాగే వయనాడ్‌కు ఉప ఎన్నిక వస్తే తన స్థానంలో ప్రియాంకను పార్లమెంట్‌కు పంపించే విషయాన్ని కూడా రాహుల్ చర్చిస్తున్నాట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీకి మద్దతుగా మూకుమ్మడి రాజీనామాలు చేసేందుకు కాంగ్రెస్ ఎంపీలు సిద్ధపడుతున్నట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ సైతం జైలుకు వెళ్లేందుకే సిద్ధపడుతున్నట్టు సమాచారం.ఎంపీలు మూకమ్మడిగా రాజీనామా చేసే అంశాన్ని కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలిస్తోంది. ఎందుకంటే లోక్‌సభలో ఎలాగూ చర్చలకు అవకశాం

మిగతా... 2లో



## ప్రజల కోసం జైలుకు వెళ్లడానికి సిద్ధమే..

- ఆదానీ, మోడీ బంధంపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటా
- ఆదానీ షెల్ కంపెనీలకు కోటాది రూపాయలు ఎలా వచ్చాయి
- చైనా కంపెనీలు ఎలా పెట్టుబడులు పెట్టగలిగాయి
- లోక్‌సభలో మాట్లాడకుండా అడ్డుకున్నారు
- అనర్హత వేటు తర్వాత తొలిసారిగా మీడియా ముందుకు రాహుల్

2లో



## ఎల్‌బీ నగర్ చౌరస్తాకు శ్రీకాంతాచారి పేరు

- ఫ్లై ఓవర్‌కు మాల్ మైసమ్మగా నామకరణం
- ఎల్బీనగర్ చౌరస్తాలో రెండో ఫ్లై ఓవర్ ప్రారంభించిన కెటిఆర్

హైదరాబాద్,మార్చి25(ప్రజామంటలు): తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారిపేరును ఎల్‌బీ నగర్ చౌరస్తాకు నామకరణం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అలాగే ఎల్బీనగర్ వద్ద ప్రారంభించుకున్న ఫ్లై ఓవర్‌కు మాల్ మైసమ్మ అని నామకరణం చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రెండు, మూడు రోజుల్లోనే జారీ చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఎల్‌బీ నగర్ ఆర్‌హెచ్‌ఎస్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఎస్‌ఆర్‌డీపీ కింద ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలో మొత్తం 12 పనులను రూ. 650 కోట్లతో చేపట్టామని కేటీఆర్ తెలిపారు. ఈ ఫ్లై ఓవర్ 9వ ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఇంకా మూడు ప్రాజెక్టులు మిగిలి ఉన్నాయి.. బైరామల్‌గూడలో సెకండ్ లెవల్ ఫ్లై ఓవర్, రెండు లూప్‌లను సెప్టెంబర్ నాటికి పూర్తి చేస్తాం. ఈ పనులను పూర్తి

మిగతా... 2లో

## 9 కొత్త మెడికల్ కాలేజీల్లో వేగంగా పనులు



- వైద్య విద్యార్థులకు హాస్టల్ వసతి పూర్తి కావాలి
- ఉమ్మడి ఎపిలో 5 కాలేజీలు ఉంటే ఇప్పుడు 26కు చేరిక
- కొత్త కాలేజీలకు అనుగుణంగా స్టాఫ్ నియామకానికి ఆదేశాలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,మార్చి 25 (ప్రజామంటలు): రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా ఏర్పాటు చేయబోతున్న తొమ్మిది మెడికల్ కాలేజీలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. తొమ్మిది కాలేజీల్లో వైద్య విద్యార్థులకు అవరమయ్యే హాస్టల్ వసతి సహా అన్ని కల్పించాలని అధికారులకు సూచించారు. తరగతులు ప్రారంభమయ్యే నాటికి అవసరమైన

మిగతా... 2లో

## సిసోడియా మధ్యంతర బెయిల్ పిటిషన్



. ఎప్రిల్ 5కు వాయిదా వేసిన రౌస్ అవెన్యూ కోర్టు

న్యూఢిల్లీ,మార్చి25(ప్రజామంటలు): ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా మద్యంతర బెయిటల్ పిటిషన్‌ను కోర్టు ఏప్రిల్ 5కు వాయిదా వేసింది. సిసిఓడియా మద్యం కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్నారు. ఈ క్రమంలో మనీశ్ సిసోడియా బెయిల్ కోరుతూ రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో పిటిషన్ పై విచారణను న్యాయస్థానం వాయిదా వేసింది. ఏప్రిల్ 5కు వాయిదా చేసినట్లు శనివారం కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో అధికారుల దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోంది. ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకుని

మిగతా... 2లో

## కెటిఆర్ రాజీనామా చేయాలి..

- లేదంటే బర్తరఫ్ చేయాలి
- నిరుద్యోగులకు పరిహారం చెల్లించాలి
- మహాధర్నాలో బండి సంజయ్ డిమాండ్



హైదరాబాద్,మార్చి25(ప్రజామంటలు): టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో అసలు నిందితులెవరో తేల్చాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ డిమాండ్ చేశారు. దోషలును తేల్చడంతో పాటు, కెటిఆర్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌ను మరోమారు తెర మీదకు తెచ్చారు. అదే సందర్భంలో నిరుద్యోగులకు కనీసం లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలన్న డిమాండ్ చేస్తున్నారు. ఇందిరాపార్క్ వద్ద బీజేపీ నిరుద్యోగ మహాధర్నాలో పాల్గొన్న బండి సంజయ్.. ప్రభుత్వ తీరును ఎండగట్టారు. పేపర్ లీక్ కేసులో విచారణ జాప్యం చేస్తూ నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని .. లేకపోతే భర్తరఫ్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. సిట్టింగ్ జడ్జితో విచారణకు అభ్యంతరమేంటని ప్రశ్నించారు.పేపర్ లీక్ కేసులో ఇద్దరే నిందితులన్న కేటీఆర్.. సిట్ 11 మందిని ఎందుకు అరెస్ట్ చేసిందో సమాధానం చెప్పా లన్నారు. పరీక్ష రాసి నష్టపోయిన అభ్యర్థులందరికీ రూ. లక్షచొప్పున పరిహారం ఇవ్వాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. 30 లక్షల నిరుద్యోగుల భవిష్యత్ ను కేసీఆర్ ప్రభుత్వం అందకారం చేసిందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు అండగా బీజేపీ ఉంటుంద న్నారు. వచ్చేది రామరాజ్యమని.. నిరుద్యోగులెవరూ ఆందోళన చెందొద్దని సూచించారు. జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని తెలిపారు. పేపర్ లీక్ కేసులో ప్రభుత్వ మెడలు వంచేదాకా ఉద్యమిస్తామని చెప్పారు. సిట్ అధికారులను తానే రమ్మన్నాని.. నోటీసులు కూడా తీసుకున్నానని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కొడుకు నౌకరీ ఊడగొట్టాలె..మా నౌకరీలు మాకు కావాలె అని బండి సంజయ్ అన్నారు. ఎహాధర్నాకు పరిమిత సంఖ్యలో నిరుద్యోగులను అనుమతించారు.

### పిఎంఎల్‌ఎ యాక్ట్ సెక్షన్62ను కల్వకుంట్ల కవిత వాడితే ???

## దర్యాప్తు అధికారుల పరిస్థితి..?


హైదరాబాద్,మార్చి25(ప్రజామంటలు): అధర్మం గా జీవన విధానం చేసే వారికి శిక్ష పడడం ధర్మ బద్ధమైనది. ఇదే నిత్య సత్యం.

కర్మ తాలూకా శిక్ష కు లింగ, వయో, కులం, మతం, జాతి భేదాలు అసలు ఉండవు.

కానీ మానవ ధర్మాలు కాలమానాలతో సంబంధం లేకుండా ధర్మ బద్ధంగా వివేకంతో, విచక్షణతో వ్యవహరించడం పరిపాటి.

దేశ వ్యాప్తంగా ప్రస్తుతం కల్వకుంట్ల కవిత పై జరుగుతున్న లిక్కర్ కుంభకోణం తాలూకా ఆరోపణల లో బాగంగా ఈడి వారి విధులు, అధికారాలను నిర్వర్తిస్తుండడం విధిగా ఉన్నప్పటికీ మహిళ గా తనపై వ్యవహరించిన తీరు అటు పార్టీ వర్గాల్లోనే కాకుండా ముఖ్యంగా మహిళా లోకం అందరిలో ఒక రకమైన వెగటుతో కూడిన అభిప్రాయం కు కారణమైంది.

ఆ వెగటు అభిప్రాయం ఈడి స్వయం ప్రతిపత్తి సంస్థగా కాకుండా కేంద్ర ప్రభుత్వ జేబు సంస్థగా, కీలు బొమ్మగా కక్ష సాధింపు చర్యగా వ్యవహరించడం.




సరే రాజకీయ పార్టీలు గెలుపు పందేరంలో వారి వారి వ్యవహారిక విధానాలు పద్దతులు అమలు చేసుకునేటప్పటికిని అందులో కాసింత ప్రజాస్వామ్యయుత మానవీయ విలువలు ఉండడం కనీస విషయంగా పరిగణించాలి.


కులం, జాతి, పార్టీలకు అతీతంగా జన్మతః మహిళ ఎన్నో శారీరక, మనో ఇబ్బందులకు గురవుతూ ఉంటుంది కాగా తనపై ఏ విధమైన కక్ష సాధింపు చర్య కూడా ఒక విధమైన సైకో ఆనందంగానే పరిగణించబడుతుంది.

ఈ లిక్కర్ కుంభకోణంలో కల్వకుంట్ల కవితను విశ్వసనీయ సాక్షిగా పలు మార్లు ఈడి లు విచారణకు ఆదేశించిన తను మాత్రం అదే విధంగా ఎప్పటికప్పుడు ఆ విచారణను గంటల తరబడి ఉన్నా ఎదుర్కోవడం తనలో ఉన్న మహిళా మనోనిబ్బరానికి ఒక మచ్చు తునకే.

తప్పు ఎవరు చేసిన తప్పే కానీ దిద్దుబాటు చర్యలు మాత్రం వేగవంతంగా న్యాయ దిశగా ఉండాలి కానీ పాశవికంగా ఉండరాదు.

మిగతా... 2లో

## ప్రజానాడి




## ఇక దేశమంతా రాహుల్ గొంతుకను వినిపిస్తుంది

### రాహుల్ ప్రశ్నలను ప్రజలు ద ప్రశ్నిస్తుంటారు: ప్రియాంక ట్వీట్

న్యూఢిల్లీ,మార్చి25(ప్రజామంటలు): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలు ఇక దేశమంతా ప్రతిధ్వనిస్తాయని ఆయన సోదరి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రకటిం చారు. ట్విటర్ వేదికగా శనివారం ప్రియాంక ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజల గొంతుకను అణిచివేయడం సాధ్యం కాదని ఆమె స్పష్టం చేశారు. పార్లమెంట్ కార్యకలాపాలకు సంబంధించిన వీడియోను ఆమె పోస్టు చేస్తూ..ఈ ప్రశ్నలు వేసినందుకే రాహుల్ గాంధీపై దాడి చేశా రని ఆమె రాసుకొచ్చారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి ప్రజల తరఫున ప్రశ్నలు లేవనెత్తితే అదానీ నౌకరు ఆ గొంతును నొక్కివేయడానికి కుట్రపన్నారని ఆమె ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పక తప్పదని ఆమె స్పష్టం చేశారు.శుక్రవారం కూడా ప్రియాంక మోడీ ప్రభుత్వంపై వరుస ట్వీట్లు చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఒక ప్రధాని(రాజీవ్ గాంధీ) కుమారుడిని దేశద్రోహి అంటూ మోడీ అనుచరులు నిందించారని ఆమె పేర్కొ న్నారు. గాంధీ కుటుంబాన్ని,



కశ్మీరు పండిట్లు అందరినీ మోడీ పార్లమెంట్‌లో అవమానించారని ఆమె అన్నారు. అయినప్పటికీ ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష పడలేదని, ఆయన పార్లమెంట్ సభ్యత్వం నుంచి అనర్హుడు కాలేదని ప్రియాంక వ్యాఖ్యానిం చారు. దేశ పార్లమెంట్ కన్నా, ప్రజల కన్నా మీ స్నేహితుడు గౌతమ్ అదానీయే గొప్పవాడా అంటూ కూడా ఆమె మోడీని ప్రశ్నించారు.

## కర్ణాటకలో కాంగ్రెస్.. తొలి జాబితాను విడుదల

- కర్నాటకలో దూకుడు పెంచిన కాంగ్రెస్
- నోటిఫికేషన్‌కు ముందే జాబితా విడుదల
- 124 మంది అభ్యర్థులతో తొలి జాబితా
- వరుణ స్థానం నుంచి సిద్దరామయ్య పోటీ

బెంగళూరు,మార్చి25(ప్రజామంటలు): కర్ణాటకలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. త్వరలో ఎన్నికలు జరగనున్న కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం మే 24న ముగియనుంది. నోటిఫికేషన్ వెలువడక ముందే.. ప్రధాన రాజకీయపార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోవాలని అధికార పార్టీ బీజేపీ ప్రణాళికలు రచిస్తుంటే.. దానికి చెక్ పెట్టాలని కాంగ్రెస్.. ఆ రెండు పార్టీలకు షాకివ్వాలని జేడీఎస్ ప్రణాళికలను ముమ్మరం చేశాయి. ఇప్పటికే ప్రచారాన్ని ముమ్మరం చేసిన కాంగ్రెస్.. తాజాగా.. కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ 124

మిగతా... 2లో



## సిసోడియా మధ్యంతర
# బెయిల్ పిటిషన్

మొదటిపేజీ తరువాయి..

విచారిస్తున్నారు. ఈడీ అధికారులు రోజూ గంటల పాటు మనీశ్ సిసోడియాను విచారిస్తున్నారు. అటు కోర్టు కూడా ఆయన కస్టడీ గడువును పెంచుతూ పోతోంది.

కీలక వివరాలు సిసోడియా చెప్పడం లేదని, విచారణకు సహకరించడం లేదని ఈడీ అధికారులు ఆరోపిస్తున్నారు. అయితే సిసోడియా మాత్రం తాను అన్ని ప్రశ్నలకూ సమాధానం చెబుతున్నట్లు వివరిస్తున్నారు. రౌజ్ అవెన్యూ కోర్టులో బెయిల్ పిటిషన్ కూడా వేశారు. దీనిపై విచారణ జరగలేదు. కస్టడీని పొడిగిస్తోందే తప్ప ఏ నిర్ణయమూ తీసుకోవడం లేదు కోర్టు. స్పెషల్ జడ్జ్ నాగ్‌పాల్ శనివారం జరగాల్సిన ఈ విచారణను వాయిదా వేశారు. దీనిపై ఈడీ వివరణ ఇచ్చిన తరవాతే తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పెరుగుతున్న కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి..

గత రెండు రోజులుగా దేశంలో కరోనా కేసుల సంఖ్యలో పెరుగుదల మొదలైందని వెల్లడించింది. ఈ కేసులతో పాటు ఈ ఒక్క రోజే కరోనా వల్ల ఆరుగురు చనిపోయారని స్పష్టం చేసింది. వారిలో ముగ్గురు మహారాష్ట్రకు చెందిన వారు కాగా, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్ కు చెందిన వారు ఒక్కొకక్కరు చొప్పున ఉన్నారని తెలిపింది. గడిచిన 24 గంటల్లో 910 మంది కోలుకోవడంతో ఈ వైరల్ ఇన్‌ఫెక్షన్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 4,41,62,832కి చేరుకుంది. రికవరీ రేటు 98.79 శాతంగా ఉంది. కేసు మరణాల రేటు 1.19 శాతంగా నమోదైంది. రోజువారీ పాజిటివిటీ రేటు, వీక్లీ పాజిటివిటీ రేటు వరుసగా 1.33 శాతం,1.23 శాతంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ కరోనా జాగ్రత్తలు విధిగా పాటించాలని కేంద్రం, అన్ని రాష్ట్రాలకు సూచిస్తోంది.

## వ్యాపారవేత్తలను ఆకర్శించడంలో విఫలం: కెటిఆర్

**హైదరాబాద్,మార్చి25(ప్రజామంటలు):** పార్లమెంటరీ ప్యానెల్ నివేదికపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు.



వ్యాపారవేత్తలను ఆకర్షించడంలో దేశం విఫలమైందన్న ప్యానెల్ పేర్కొంది. చైనా నుంచి బయటకు వచ్చే వ్యాపారులను ఆకర్షించలేదని నివేదికలో పేర్కొనడం జరిగింది. బీజేపీకి ఆర్థికం కంటే రాజకీయమే ప్రాధాన్యమైందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాజకీయానికి ప్రాధాన్యమిస్తే ఫలితాలు ఇలాగే ఉంటాయి. టెలిప్రాంప్టర్ చూసి ప్రసంగించడం సులువే. పటిష్ట ప్రయత్నాలు లేకపోతే ఫలితాలు రావడం కష్టం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఎల్‌బీ నగర్ చౌరస్తాకు
# శ్రీకాంతాచారి పేరు

మొదటిపేజీ తరువాయి..



చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎల్‌బీ నగర్ చౌరస్తా దాటాలంటే గతంలో 15 నుంచి 20 నిమిషాల సమయం పట్టేదని కేటీఆర్ గుర్తు చేశారు. ఇప్పుడు ఫ్లై ఓవర్ ఓవర్లు, అండర్ పాస్‌లు అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ ఇబ్బంది లేదు. ఈ ఫ్లై ఓవర్లు మాత్రమే కాదు.. ప్రజా రవాణా మెరుగుపడల్సిన అవసరం ఉంది. మళ్లీ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే. తప్పకుండా నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు మెట్రోను తీసుకువస్తాం. హయత్‌నగర్‌కు కూడా విస్తరిస్తాం. ఎయిర్‌పోర్టు వరకు కూడా మెట్రోను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాం. గడ్డి అన్నారం మార్కెట్‌లో వెయ్యి పడకల టిమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. రాబోయే సంవత్సరన్నర కాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తాం అని వివరించారు. జీవో నంబర్ 118 కింద దశబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చొరవతో పరిష్కరించుకున్నాం. ఈ నెలఖారు వరకు పట్టాలు అందించి, ఆ బాధ నుంచి విముక్తి చేస్తాం. మిగిలిన కాలనీల వారికి కూడా న్యాయం చేస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 9 కొత్త మెడికల్ కాలేజీల్లో వేగంగా పనులు

మొదటిపేజీ తరువాయి..

ఫర్నీచర్, ఎక్విప్మెంట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మెడికల్ కాలేజీల నిర్మాణ పనులపై శనివారం ఎంసీహెచ్‌ఆర్‌డీ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చ్చే జూలై ఆగస్టు నాటికి అకడమిక్ ఇయర్ ప్రారంభం అయితే కొత్తగా 9జిల్లాల్లో విద్య, వైద్యం ప్రజలకు మరింత చేరువవుతుందన్నారు. ఈ ఏడాది 9 మెడికల్ కాలేజీలు సాధిస్తే, రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 26 కు చేరుతుందని, ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 3690కి పెరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు 5 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు 26కు చేరుతుండడం వైద్యం, విద్యను బలోపేతం చేయాలన్న సీఎం కేసీఆర్ పట్టుదలకు నిదర్శనం అన్నారు. 60 ఏళ్లలో 5 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, గడిచిన 8, 9 ఏళ్లలో 21 మెడికల్ కాలేజీలు రావడం గొప్ప విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదనీ, అయినప్పటికీ వెనుకాడకుండా సీఎం కేసీఆర్ ప్రజలకు వైద్యం, వైద్య విద్యను చేరువ చేసేందుకు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని వివరించారు. తొమ్మిది మెడికల్ కాలేజీలు ప్రారంభించే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 67 మందికి ప్రమోషన్లు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. 210 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు వారం రోజుల్లో కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. 1,442 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ చివరి దశకు చేరిందని, రెండు మూడు రోజుల్లో ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసి, పది రోజుల్లో తుది నియామక పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సెలింగ్ నిర్వహించి తొమ్మిది మెడికల్ కాలేజీల్లో వీరిని నియమించాలన్నారు. కాలేజీల విషయంలో సమన్వయం కోసం మంత్రులు ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, అజయ్ కుమార్, పలు జిల్లా కలెక్టర్లతో మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనరలో గతేడాది 8 మెడికల్ కాలేజీలు ఒకేసారి ప్రారంభించి రికార్డు సృష్టించామని, ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది కరీంనగర్, ఖమ్మం, కామారెడ్డి, వికారాబాద్, జనగాం, నిర్మల్, భూపాలపల్లి, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎంబీబీఎస్ అకడమిక్ ఇయర్ ప్రారంభమ య్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని కాలేజీలు నేషనల్ మెడికల్ కమిషన్ నుంచి అనుమతులు పొందేలా సిద్దంగా ఉండాలన్నారు. ఎన్ఎంసీ నిబంధనలు సంతృప్తి చెందేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లోపాలు లేకుండా చూడాలన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ బృందం పరిశీలనకు వస్తున్న నేపథ్యంలో పనులు వేగవంతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మంత్రి కోరారు. మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేసేందుకు ఈ నెల 28 న ఆయా తొమ్మిది జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, కాలేజీల ప్రిన్సిపాల్స్, ఇంజినీర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. వచ్చే వారం రోజుల్లో కొత్త మెడికల్ కాలేజీలు సందర్శించి, పనులు వేగిరం చేసేలా చర్యలు తీసుకోవాలని డీఎంఈ రమేశ్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. సమీక్ష సమావేశంలో హెల్త్ సెక్రెటరీ రిజ్వీ, డీఎంఈ రమేశ్ రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, టీఎస్ఎంఎస్ ఐడీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్, ఇతర ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.

# జైలుకు రాహుల్..!?

మొదటిపేజీ తరువాయి..

లేదు. మాట్లాడేందుకు అవకాశం రావడం లేదు. దీనిని సాకుగా చేసుకుని ప్రజాక్షేత్రంలో మరింత బలపడాలని కాంగ్రెస్ యోచిస్తోంది. త్వరలో సూరత్ లేదా ఢిల్లీలో భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అధిష్టానం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. మరోవైపు రాహుల్‌పై అనర్హత వేటు ప్రతిపక్షాల ఐక్యతకు మార్గం ఏర్పడింది. మహారాష్ట్రలో శరద్ పవార్, ఉద్ధవ్‌ఠాక్రే, ఢిల్లీలో కేజ్రీవాల్, తమిళనాడులో స్టాలిన్, బెంగాల్‌లో మమత నుంచి తెలంగాణలో కేసీఆర్ వరకూ విపక్షనేతలు స్పందించిన తీరు ఇందుకు ఉదాహరణగా చూడాలి. రాహుల్‌పై వేటుతో రాబోయే రోజుల్లో రాజకీయ పర్యవసానాలు తీవ్రంగా ఉండనున్నాయని విశ్లేషించాయి. ప్రతిపక్ష నేతల స్వరాన్ని తొక్కిపట్టేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని శరద్ పవార్ ఆరోపిస్తే.. ఇంకే మాత్రం ఆలస్యం చేయకుండా ప్రతిపక్షాలు ఏకం కావాలని ఆర్జేడీ నేత తేజస్వియాదవ్, శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే, ఆప్‌నేత కేజ్రీవాల్ పిలుపునిచ్చారు. వారంతా స్పందించిన తీరు చూస్తే.. దేశంలో త్వరలో ప్రతిపక్షాల నేతృత్వంలో బలమైన ఫ్రంట్ ఏర్పాటుకు అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. జనతాపార్టీ తరహాలో ఉమ్మడిగా ఫ్రంట్ లేదా కూటమితో ముందుకు సాగాలని చూస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఇప్పుడు తన నాయకత్వం గురించి ఆలోచించే పరిస్థితిలో లేదని, అన్ని పార్టీలతో కలిసి పోరాడేందుకే సమాయత్తమవుతోంది. జైలుకు వెళ్లడం ద్వారా రాహుల్ పట్ల దేశంలో మరింత ఆదరణ పెరగగలదని కూడా భావిస్తున్నారు. అయితే అన్నవిషయాలను, అనేక మార్గాలను కాంగ్రెస్‌తో పాటు ఇతర నేతలు కూడా చర్చిస్తున్నారు. ఎలా వెళితే మోడీని ఢీకొనగలమో అన్న ఆలోచనలో విపక్ష పార్టీలు మేధోమధనం చేస్తున్నాయి.

## ప్రజల కోసం
# జైలుకు వెళ్లడానికి సిద్ధమే..

- **ఆదానీ, మోడీ బంధంపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటా**
- **ఆదానీ షెల్ కంపెనీలకు కోటాది రూపాయలు ఎలా వచ్చాయి**
- **చైనా కంపెనీలు ఎలా పెట్టుబడులు పెట్టగలిగాయి**
- **లోక్‌సభలో మాట్లాడకుండా అడ్డుకున్నారు**
- **అనర్హత వేటు తర్వాత తొలిసారిగా మీడియా ముందుకు రాహుల్**

**న్యూఢిల్లీ,మార్చి25(ప్రజామంటలు):** అదానీ షెల్ కంపెనీలపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అలాగే ప్రజల కోసం జైలుకు వెళ్లడానికి కూడా వెనకాడనని అన్నారు. అదానీ వ్యవహారాన్ని తాను ప్రశ్నిస్తూనే ఉంటానని రాహుల్ గాంధీ చెప్పారు. అనర్హత వేటు వేసినా..జైల్లో వేసినా..కొట్టినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. అదానీ ఇష్యూను డైవర్ట్ చేయడానికే తనపై అనర్హత వేటు వేశారని చెప్పారు. అనర్హత వేటు తర్వాత తొలిసారిగా మీడియా ముందుకు వచ్చిన ఆయన..అదానీ కంపెనీల్లో ఎవరు పెట్టుబడి పెట్టారో చెప్పాలన్నారు. అదానీ కంపెనీలో పెట్టుబడులు పెట్టిన షెల్ కంపెనీలు డిఫెన్స్ సెక్టార్‌తో ముడిపడి ఉన్నాయి. ఒక చైనా జాతీయుడికి కూడా ఈ పెట్టుబడులతో లింక్ ఉంది. అందుకే ఆ పెట్టుబడుల వివరాలేంటో చెప్పాలని అడిగాను. ప్రజల్లోనే ఉంటాను.. భారత్ జోడో యాత్రలో ప్రజల్లోకి వెళ్లాను. నేను భారత దేశ ప్రజాస్వామ్యం కోసం పోరాడాను. పోరాడుతూనే ఉంటానని ప్రకటించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే వ్యక్తివే అయితే నాకు మాట్లాడే అవకాశం లేకుండా ఎందుకు చేస్తున్నావు? భారత ప్రజల ప్రజాస్వామిక గొంతు వినిపించేందుకు, కాపాడేందుకు నేనిక్కడ ఉన్నాను. నేను దేనికీ భయపడనని రాహుల్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకు ఇదివరకటిలా మీడియా సంస్థల నుంచి లభించిన మద్ధతు ఇప్పుడు లేదు. ఇది ఓబీసీల వ్యవహారం కాదు. ఇది మోదీ-అదానీల సంబంధానికి సంబంధించిన వ్యవహారం. దాన్నుంచి దృష్టి మళ్లించడం కోసం విదేశాల్లో నా వ్యాఖ్యల గురించి మాట్లాడతారని, అనర్హత అంశాన్ని తీసుకొస్తారని మండిపడ్డారు. ఇప్పుడు ఓబీసీ అంటున్నారు. నేను నిజం మాట్లాడతాను. మాట్లాడుతూనే ఉంటాను. నాపై అనర్హత వేటు వేసినా, జైల్లో పెట్టినా నాకు పెద్ద తేడా ఏమీ లేదని రాహుల్ స్పష్టం చేశారు.. అనర్హతలు లాంటివి నన్ను ఏమి చేయలేవు. ఇలాంటి వాటిని నేను పట్టించుకోను. నా పోరాటాన్ని యధావిధిగా కొనసాగిస్తాను. మోదీని ప్రశ్నిస్తూనే ఉంటాను. ఇది ఓబీసీ వ్యవహారం కాదు... మోదీ, ఆదానీ మధ్య ఉన్న బంధం పై ప్రశ్నిస్తున్నాను. రూ. 20 వేల కోట్లు ఎక్కడివి, ఎక్కడి నుంచి ఆదానీ షెల్ కంపెనీల్లోకి వచ్చాయో చెప్పాలి. ఈ దేశం నాకు ప్రేమ, ఆప్యాయత సహా అన్ని ఇచ్చిందని రాహుల్ చెప్పారు. అదానీ షెల్ కంపెనీల్లో రూ. 20 వేల కోట్లు పెట్టుబడులు ఎవరు పెట్టారని కాంగ్రెస్ మాజీ ఎంపీ రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అదానీ షెల్ కంపెనీల్లో ఎవరుపెట్టుబడులు పెట్టారో ప్రధాని మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. చైనీయులు అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారని ఆరోపించారు. మోడీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పటి నుంచే అదానీతో సంబంధాలున్నాయని వెల్లడించారు. నిబంధనలను ఉల్లంఘించి అదానీకి ఎయిర్ పోర్టుల నిర్మాణ బాధ్యతలను కట్టబెట్టారని ఆరోపించారు. లండన్ తన ప్రసంగంపై కేంద్ర మంత్రులు అబద్దాలు ప్రచారం చేశారని రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ లోనూ అబద్దాలు మాట్లాడారని చెప్పారు. మంత్రుల ఆరోపణలపై సమాధానం చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని స్పీకర్ ను కోరితే..స్పీకర్ నవ్వి మాట్లాడే అవకాశం రాదని తనతో చెప్పినట్లు వెల్లడించారు. అదానీ వ్యవహారంలో పార్లమెంట్ కు సాక్ష్యాలు సమర్పించానన్నారు. లోక్‌సభలో కావాలనే తన ప్రసంగాన్ని తొలగించారని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడులు జరుగుతున్నా యని రాహుల్ గాంధీ మండిపడ్డారు. తనపై వేటే అందుకు నిదర్శనమని చెప్పారు. తాను దేనికి భయపడనని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రశ్నించడం మాత్రం మానేది లేదని స్పష్టం చేశారు. జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధమనేనన్నారు. ప్రధాని మోడీ దృష్టిలో దేశమంటే అదానీ..అదానీ అంటే దేశం అని రాహుల్ గాంధీ విమర్శించారు. దేశం తనకు ప్రేమ, గౌరవం ఇచ్చిందని అన్నారు. తనకు అండగా నిలిచిన విపక్షాలకు ధన్యవాదాలు తెలిపారు. మోడీకి భయం పట్టుకుందని..ఆయనే విపక్షాలకు ఆయుధం ఇచ్చారని చెప్పారు.

## ఉజ్వల స్వచ్ఛంధ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# ఉగాది నంది పురస్కార అవార్డ్ ...

**మార్చ్ 25 (ప్రజా మంటలు):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లోని ముచ్కూర్ గ్రామానికి చెందిన గ్రామ పురోహితులు జోషి శ్రీనాథ్ పురోహితంలో ఉజ్వల స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో నంది అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురోహితంలో



ఉగాది నంది పురస్కారం రావడం సంతోషమని, గతం సంవత్సరం పురోహితంలో కూడా వేదిక్ కల్చర్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ జోషిని మహాభాగ్య నగర బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం ప్రత్యేకంగా అభినందించింది.

# హుండీ లెక్కింపు

**జగిత్యాల మార్చి 25( ప్రజా మంటలు):** శ్రీ శ్రీనివాసాంజనేయ భవని శంకర దేవాలయం మార్కెట్, జగిత్యాల జిల్లా. హుండీ లెక్కింపు. జగిత్యాల పట్టణంలోని మార్కెట్ లో ఉన్న శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయం లో తేదీ:- 25-03-2023 శనివారం రోజున హుండీ లెక్కింపు నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖా జగిత్యాల డివిషనల్ ఇన్స్పెక్టర్ రంగు.రవి కిషన్ పర్యవేక్షణలో మరియు ఆలయ ఈ.ఓ. పి.వేణుగోపాల్ సమక్షంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో "రూ.2,20,350"00"ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈ.ఓ. పి.వేణుగోపాల్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీలు,బాశెట్టి లవకుమార్, గౌరిశెట్టి రాజు,ఆలయ అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు..



**జగిత్యాల మార్చి 25( ప్రజా మంటలు): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో భగవద్గీత పట్టణ పోటీలు నిర్వహించగా జగిత్యాల పట్టణము బ్రాహ్మణ వీధికి చెందిన కస్తూరి హరిప్రియ ప్రథమ ర్యాంకు సాధించగా శనివారం హనుమాన్ చాలీసా భక్త బృందం వారిచే బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో హరిప్రియను హనుమాన్ చాలీసా భక్త బృందం నిర్వాహకులు సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మ,సంగనభట్ల నరేంద్ర శర్మలు స్వామి వారి శేష వస్త్రాలతో కుమారి హరిప్రియను సత్కరించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా భక్త బృందం పాల్గొన్నారు.**

# పేపర్ లీకేజీ కేసు
## నలుగురి నిందితుల కస్టడీకి అనుమతి

**హైదరాబాద్,మార్చి25( ప్రజా మంటలు):** పేపర్ లీకేజ్ కేసులో నలుగురు నిందితులను రెండోసారి కస్టడీలోకి తీసుకునేందుకు సిట్ అధికారులకు నాంపల్లి కోర్టు అనుమతి ఇచింది. ఏ -1 ప్రవీణ్, ఏ -2 రాజశేఖర్, ఏ -4 డాక్య, ఏ -5 కేతావత్ రాజేశ్వర్ ను కస్టడీకి తీసుకునేందుకు అనుమతి ఇచ్చింది. సిట్ అధికారులు మూడు రోజుల పాటు నలుగురు నిందితులను విచారించన్నారు. మార్చి 26వ తేదీ నుండి మంగళవారం వరకు కస్టడీలోకి తీసుకుని సిట్ అధికారులు విచారించనున్నారు. మిగిలిన ముగ్గురి కస్టడీ పిటిషన్ నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. ఏ-10 షమీమ్, ఏ -11, సురేష్, ఏ -12 రమేష్ ల కస్టడీ పిటిషన్ సోమవారానికి వాయిదా వేసింది. మొదటిసారి కస్టడీలో తీసుకున్నప్పుడు నిందితులు ఎటువంటి సమాచారాన్ని తెలుపలేదని సిట్ అధికారులు నాంపల్లి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పేపర్ లీకేజీలో అరెస్ట్ అయిన నిందితులు పూర్తి సమాచారాన్ని ఇవ్వడం లేదని వివరించారు. పేపర్ లీకేజీలో జరిగిన చైన్ ప్రాసెస్ పై నిందితులు నోరు మెదపడం లేదన్నారు. కేవలం ముగ్గురి పేర్లు మాత్రమే చెప్పారని, మిగతా వారి పాత్ర బయటపడాల్సి ఉందన్నారు. పేపర్ లీకేజ్ కు ఉపయోగించిన పరికరాలపైనా నిందితులను ప్రశ్నించాలని నాంపల్లి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు మూడు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చింది.

## కర్ణాటకలో కాంగ్రెస్..
# తొలి జాబితాను విడుదల

(మొదటి పేజీ తరువాయి)

మంది అభ్యర్థులతో శనివారం తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో మాజీ ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ కూడా ఉన్నారు. మాజీ సీఎం సిద్ధరామయ్య వరుణ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతుండగా, శివకుమార్ కనకపుర నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. దీంతో గడువుకన్నా ముందే ఎన్నికల ప్రక్రియను ముగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలను చేస్తోంది. దీంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశముందని తెలుస్తోంది. 2018లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 224 స్థానాలకు గాను బీజేపీ 104 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 78 సీట్లు, జేడీఎస్ 37 సీట్లు కైవసం చేసుకున్నాయి. కర్ణాటక ప్రజ్ఞావంత జనతా పార్టీ, బహుజన్ సమాజ్ వాదీ పార్టీ చెరో సీటు దక్కించుకోగా.. ఒక ఇండిపెండెంట్ సైతం గెలుపొందారు. పార్టీ సీనియర్ నేత, మాజీ సీఎం సిద్ధ రామయ్య, పీసీసీ అధ్యక్షుడు డీకే కుమార్ ఉన్నారు. మరో ముఖ్య విషయమేమిటంటే సిద్ధ రామయ్య.. తన కుమారుడు యతీంద్ర స్థానమైన మైసూరులోని వరుణ నియోజకవర్గం నుంచి పోటీకి సిద్ధమయ్యారు. గతంలో సిద్ధ రామయ్య అదే స్థానం నుంచి పోటీ చేసి పలుమార్లు విజయం సాధించారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం తన కొడుకు యతీంద్ర కోసం ఆ స్థానాన్ని త్యాగం చేశారు. వరుణ నుంచి పోటీ చేసి గెలుపొందారు.

ఈ సారి కోలార్ నుంచి కాకుండా వరుణ నుంచి పోటీ చేయాలని రాహుల్ గాంధీ సూచన మేరకు సిద్ధరామయ్య ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. సిద్ధ రామయ్య వరుణ నుంచి పోటీ చేయనుం డడంతో.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కొడుకు ఎక్కడ్నుంచి పోటీ చేస్తాడన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. తాజాగా పార్టీ ప్రకటించిన జాబితాలో అసలు ఆయన పేరు కూడా లేకపోవడంతో యతీంద్రకు ఎమ్మెల్యేగా కాకుండా ఎంపీ టికెట్ ఇచ్చే అవకాశాలు న్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి.

## పిఎంఎల్ఎ యాక్ట్ సెక్షన్62ను కల్వకుంట్ల కవిత వాడితే ???
# దర్యాప్తు అధికారుల పరిస్థితి..?




(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లలు, వృద్దులపై ప్రత్యేక విధానాలు పాటించాలి.

మన హైందవ సంస్కృతి లోనే ప్రత్యక్షంగా లేక పరోక్షంగా సంబంధం కలిగిన మహిళపై చేసిన పైశాచిక విషయాలకు ఘనమైన రాజ్యాలు, రాజులు కూలిపోవడం ను మన చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వం రాజకీయపరంగా బలమైన సదరు పార్టీలను లొంగదీసుకునే చర్య గా ఈ జరుగుతున్న వ్యవహారం ఉంటుంది అనేది ప్రతిపక్ష పార్టీల బలమైన ఆరోపణ.

న్యాయ నిర్ధారణ అమలు పై ఆలస్యం న్యాయాన్ని తిరస్కరించడమే అనేది న్యాయ సూక్తి.

ఆరోపణలకు ఉపయుక్తంగా కల్వకుంట్ల కవిత పై జైలు శిక్ష ఖరారు అవడం ఒకరకంగా ప్రతిపక్ష పార్టీలలో అధర్మంపై విజయంగా అనుకోవచ్చు కానీ...

ఒకవేళ కల్వకుంట్ల కవిత ఈ విచారణ అనంతరం కడిగిన ముత్యం గా బయటకి వస్తే ???

మహిళగా తనకు ఉన్న హక్కు లను సవాలు చేస్తే ???

ఆత్మాభిమానం తో పిఎంఎల్ఎ యాక్ట్ కు లోబడి వ్యవహరిస్తే ???

అసలు ఈ పిఎంఎల్ఎ యాక్ట్ సెక్షన్62 (సబ్ సెక్షన్ 2) ఏమిటి ????

**బాధాకరంగా శోధిస్తే కలిగే శిక్ష :**

ఎవరైనా అధికారి ఈ చట్టం ద్వారా వ్రాత పూర్వకంగా నమోదు చేయబడిన కారణాలు లేకుండా, తన అధికారాలను అమలు చేయడం లో ఆరోపిత, అనుమానిత వ్యక్తిని అనవసరంగా నిర్బందించడం, శోధించడం, అరెస్ట్ చేయడం వంటి చర్యలకు ఉపక్రమించడం వలన సదరు అధికారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా 50లక్షల వరకు జరిమానా లేదా ఒక్కోసారి రెండూ శిక్షలు ఉండవచ్చును.

ఇలాంటి సందర్భంలో పిఎంఎల్ఎ యాక్ట్ సెక్షన్ 64 ప్రకారం ఏ స్థాయిలోని కోర్టు కూడా అరెస్ట్ కు సంబందించి ఎలాంటి నోటీస్ లు సంబంధిత ఈడి లేదా సీబీఐ లకు జారీ చేయడానికి వీలు లేదు.

మహిళకు మన దేశంలో బలమైన చట్టాల రక్షణ ఉంది. అందులో భాగంగా రైట్ టు ప్రైవేట్ డిఫెన్స్ / రైట్ టు సెల్ఫ్ డిఫెన్స్, తనకై గౌరవం మరియు మర్యాద హక్కు లను సవాలు చేయడం వలన సదరు ప్రతిపక్షాలను, వారికి కొమ్ము కాసే వారిని ముప్పు తిప్పలు పెట్టడం అలాగే వారిని విడదీయరాని నీడల వెంటాడడం జరుగుతుంది.

రాజకీయ క్రీడలో కక్ష సాధింపులు మహిళ చుట్టూ ఎప్పటికీ ఉండరాదు కానీ ఎప్పటికైనా తప్పు మాత్రం తప్పే అది ఎవరు చేసినా తప్పే దానికి శిక్ష సమర్ధనీయమే.

కక్ష సాధింపులు తాత్కాలిక చర్యగా ఉన్నప్పటికినీ దీర్ఘ కాలంగా ఆరోగ్య సమాజ నిర్మాణానికి రాహిత్యాలే.

సిద్ధాంతాలు, రాద్ధాంతం లు ఏవి ఏమైనప్పటికీ ప్రజాస్వామ్య యుతంగా పరిపాలనలో బాగంగా ప్రజాస్వామ్యమే పరిడవిల్లాలి.

న్యాయం ధర్మయుతంగా న్యాయ పరచబడాలి.



**- సిరిసిల్ల రాజా విక్రాంత్ శర్మ.**
**9963349493.**

## ధర్మపురి దేవస్థాన హుండీ ఆదాయం రూ. 33.21 లక్షలు

**ధర్మపురి మార్చి 25 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి 33.21లక్షల హుండీ ఆదాయం లభించింది. శుక్ర వారం దేవస్థానంలోని వివిధ ఆలయాలలో ఉన్న హుండీలను 01-03-2023 నుండి 24-



03-2023 వరకు 24 రోజులకు సంబంధించి విప్పి లెక్కించగా మొత్తం ఆదాయము 33,21,874/-లు నగదు రూపంలో లభించాయి. మిశ్రమ బంగారము 53.600 గ్రాములు, మిశ్రమ వెండి 8 కిలోల 100 గ్రాములు, విదేశి నోట్లు 20 లభించాయి. దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎ. చంద్రశేఖర్, సహాయ కమీషనర్, దేవాదాయశాఖ, కరీంనగర్ గారు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాస్, దేవస్థాన పునరుద్ధరణ కమిటీ సభ్యులు గందె పద్మ శ్రీనివాస్, అక్కెనపెల్లి సురేంధర్, ఇనగంటి రమ వెంకటేశ్వర్ రావు, గునిశెట్టి రవీంధర్, దేవస్థాన సూపరింటెండెంట్ డి. కిరణ్, ఉప ప్రధాన అర్చకులు శ్రీ నేరళ్ళ శ్రీనివాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఎ. శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి జక్కు దేవేంధర్, తిరుమల సేవా గ్రూప్ సభ్యులు, కరీంనగర్, ధర్మపురి, లక్షెటిపేట సేవకులు, ఇతరులు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది, పోలీస్ సిబ్బంది, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం జనగామ జిల్లా పరిధిలో ఉన్న పెద్దపహాడ్, మరిగడి, వడ్లకొండ ఈ మూడు ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువు తున్న 50 మంది



విద్యార్థులకు దాత ఇ. అమృత, ఎడిఇ విద్యుత్ శాఖ సహకారంతో ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. వచ్చేనెలలో ఏప్రిల్ 3నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్ష జరుగుతునందున్న పిల్లలకి ఎంతగానో ఉపయోగపడు తుందని ఉద్దేశంతో ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కుల్లాయి నాయక్, ప్రధానోపాధ్యాయులు ఐలయ్య, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుమితా, సరళ దేవి, మైపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

## గాగిరెడ్డిపల్లె గ్రామానికి మొదటి స్థానం

### సర్పంచ్ సన్నిల్ల వెంకటేష్‌కు సన్మానం

**చిగురుమామిడి మార్చి 25 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలో జాతీయ గ్రామ పంచాయతీల అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా మండల స్థాయిలో



గాగిరెడ్డిపల్లె గ్రామానికి మొదటి స్థానం రావడం తో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్పంచ్ సన్నిల్ల వెంకటేష్ కి సన్మానం చేయడం జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్,వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి అధికారులు ఎంపీఓ శ్రావణ్ చేతులమీదుగా అవార్డు పత్రం అందుకోవడం పట్ల శనివారం రోజున ఇందుర్తి గ్రామంలో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో మెమెంట తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం చైర్మన్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ....మండల స్థాయి అవార్డు రావడానికీ కృషి చేసిన గ్రామ ప్రథమ పౌరుడు పంచాయితీ కార్యదర్శి కి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు రానున్న రోజుల్లో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో కూడా మొదటి స్థానం రావడం కొరకు మీరు సయశక్తులా కృషి చేయాలని కొనియాడారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే పాలకవర్గంతో పాటు గ్రామ ప్రజలకు సహకరించినప్పుడే గ్రామ%శీ% అభివృద్ధి చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల మొగిలి బిజెపి మండల నాయకులు కూన సంతోష్ కుమార్, జర్నలిస్టులు గుడికందుల దాసు, సోన్నాయిల భరత్, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.





తరిగొప్పులలో 10వ తరగతి విద్యార్థులకు ఎన్ఎస్ఈఐ ఆధ్వర్యంలో అర్జునరెడ్డి సొంత ఖర్చులతో పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్ లను తాహసిల్దార్ హరిప్రసాద్ అందజేశారు. పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, శ్రీనివాస్, అర్జున్, జంగ వీరయ్య, రంజిత్ రెడ్డి, ఉషా కిరణ్, ఉపేందర్రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, పవన్, రఘు వంశీ

## మార్చి 27 న సర్వసభ్య సమావేశం



**ఎల్కతుర్తి మార్చి 25 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని ది ఎల్కతుర్తి విశాల సహకార సంఘం లి. మార్చ్ 27 న సోమవారము 12 గంటలకు సహకార సంఘము నందు సర్వసభ్య సమావేశం జరుగును. కావున సంఘ సభ్యులు అందరూ తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు చైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.... గత సంవత్సరము ఆదాయం ఖర్చులు మళ్లీ వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రణాళికలు ఇవన్నీ సహకార సంఘం సభ్యుల సూచన మేరకు ఇంకేమైనా కొత్త పనులు ప్రారంభించుకోవాలని తెలిపారు. సంఘ సభ్యులు, డైరెక్టర్లు, గ్రామ ప్రజలు, అన్ని పార్టీల ముఖ్య నాయకులు పాల్గొనాలని కోరారు.

# జనగామలో నేడే లయన్స్ ప్రభంజనం

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 320ఎఫ్ అవిభక్త వరంగల్ జిల్లా ప్రాంతానికి చెందిన లయన్స్ జిల్లా ఏడవ మహాసభ ప్రభంజనం పేరుతో ఆదివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు తెలిపారు. జనగామ భ్రమరాంబ కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న ఈ మహాసభలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకరరావు పాల్గొంటున్నారు. గౌరవ అతిథులుగా లయన్స్ మల్టిపుల్ నాయకులు డా. జీ. బాబురావు, ఎం. విద్యాసాగర్ రెడ్డి, ముచ్చ రాజిరెడ్డి, ఉపజిల్లా గవర్నర్ లు ఎన్. వెంకటేశ్వర రావ్, కుందూరు వెంకట్ రెడ్డి, కన్వెన్షన్ చైర్మన్ జిల్లా చీఫ్ అడ్వైసర్ డాక్టర్.డి.లవకుమార్ రెడ్డి, జిల్లా కేబినెట్ అడ్వైసర్ పి. సంపత్ రెడ్డి పాల్గొంటున్నారు. ఉదయం 8 గంటలకు దివంగత లయన్ నాయకులకు శ్రద్ధాంజలి ఘటించే ఆధ్యాత్మిక సమ్మేళనం, 9.30 గంటలకు జిల్లాలోని క్లబ్బుల సేవా కార్యక్రమాల బ్యానర్ ప్రదర్శన, 11.00 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి ఇతర అతిథులు పాల్గొనే సమావేశంలో జిల్లా గవర్నర్ కీ నోట్ ప్రసంగం, అనంతరం 12.00 గంటలకు 1 వ ప్లీనరీ, భోజన విరామం తర్వాత 3.00 గంటలకు 2వ ప్లీనరీ సమావేశాలు, 2023-24 లయనిస్టిక్ సంవత్సరం కోసం నూతన నాయకులను ఎన్నుకోనే



కార్యక్రమాలు వరుసగా జరుగుతాయి. చివరి అంశంగా జిల్లా గవర్నర్ ఎలెక్ట్ తన టీమ్ ను పరిచయం చేస్తారని జిల్లా గవర్నర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం కాలములో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరిస్తూ 76 లయన్స్ క్లబ్బులు అంతర్జాతీయ సంస్థ నిర్దేశించిన అన్న ప్రసాద వితరణ, పర్యావరణ పరిరక్షణ, నేత్రం ప్రధానం, మధుమేహం, చిన్న పిల్లల కాన్సర్ వ్యాధి నిర్ధారణ తదితర సేవాకార్యక్రమాలు 4500 పైగా నిర్వహించి 5 లక్షల 60 వేలకు పైగా లబ్ధిదారులకు సేవాలందించామని తెలిపారు, అలాగే నాయకత్వ శిక్షణ, సభ్యుల సంఖ్య పెరుగుదల, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కు నిధుల సేకరణ తదితర విషయాలలో రాష్ట్ర (మల్టిపుల్) స్థాయిలో ముందున్నామని తెలిపారు. ఇప్పటివరకు ప్రతినిధులుగా తమ పేర్లు నమోదు చేసుకున్న 700 మంది లయన్స్ ఇతర నాయకులు సుమారు వెయ్యి మంది పాల్గొనే ఈ ప్రభంజనం ఏర్పాట్లను జిల్లా క్యాబినెట్ సెక్రటేరియట్ నాయకులు నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్ రావు, చంద్రగిరి ప్రసాద్, కుర్రెముల యాదగిరి, కృష్ణజీవన్ బజాజ్, కన్నా శ్రీనివాసులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతినిధులందరు సకాలంలో పాల్గొని ప్రభంజనం వేడుకలను విజయవంతం చేయగలరని జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు కోరారు.

# బాల ప్రతిభా పురస్కారాలు

**సిరిసిల్ల మార్చి 25 (ప్రజామంటలు):** కీర్తిశేషులు డాక్టర్ చింతోజు బ్రహ్మయ్య, బాలమణి మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు వారు 2010సం.నుండి వివిధ విభాగాలలో బడి పిల్లల రచనలకు పురస్కారాలు అందిస్తున్నారు. 2020,2021, 2022 సం.లకు గాను పురస్కారానికి ఎంపికైన వారి జాబితాను విడుదల చేస్తూ విజేతలకు నగదు, మెమొంటో, సర్టిఫికెట్, శాలువాలతో సత్కరించనున్నట్లు నిర్వాహకులు డా. శంకర్, డా. రాజారావు నారాయణ, డా. నారోజు దేవేంద్ర కోటి ఉమెన్స్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ చారి మొదలగువారు తెలిపారు. వ్యక్తిగత విభాగంలో 2022సం. నికి గాను: 1. నిజమైన స్నేహితుడు, 2. కథా వసంతం 3. పచ్చ పచ్చని కథలు, 4. రిజ్జు శతకం, 5. వేదాంజనం. 2021సం. నికి గాను 6. అహల మాట, 7. కవితా ఆణిముత్యాలు, 8. కథ ఉదయం, 9. శ్రీజ కథలు, 10. శ్రీజ పద్య లహరి.2020సం. నికి గాను 11.మట్టి రెక్కలచందమామ, 12. ముద్దబంతి, 13. బంగారు బాల్యం, 14. అనిత పదాలు. పుస్తకాల విభాగం : 2020సం. నికి గాను 1. కోయిలాలో కోయిలా, 2. గుర్రాల గొంది మువ్వలు, 3. పూల గోపురం, 4. తొలి జల్లు, 5. గడ్డి పూలు, 6. సికింద్లాపూర్ సిరిమువ్వలు, 7. పరిమళం, 8. చైతన్య దీపాలు, 9. కొత్తపేట కలాలు, 10. సర్పయాగం, 11. నల్లగొండ జిల్లా బడి పిల్లల కథలు. 2021సం. నికి గాను 12. లేత చిగురులు, 13. తొలి పొద్దు, 14. కవిత్వ పరిమళాలు, 15. వెలుతురు చినుకులు, 2022సం. నికి గాను, 16. దేవునిపల్లి



బడి పిల్లల కథలు, 17. సిరిసిల్ల సిరిమల్లెలు, 18. చిప్పగిరి కథలు, 19. చిట్టి కథల చిరుసవ్వడి, 20. నేరెళ్లపల్లి నేరేడు ఫలాలు, 21. బాలల కథల బండి, 22. కుకునూరు పల్లి ఆణిముత్యాలు, 23. లెట్ మి ఫ్లై, 24. వేచరేణి వెలుగులు, 25. కతల చెట్టు, 26. పసి మొగ్గల పరిమళం విజేతలందరికీ పురస్కార ప్రధానోత్సవ తేదీని త్వరలో ప్రకటిస్తామని నిర్వాహకులు, కన్వీనర్ గర్రెపెల్లి అశోక్ తెలిపారు.

# సకాలంలో రుణాలను చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

- చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి

**చిగురుమామిడి మార్చి 25 (ప్రజామంటలు):** రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి కోరారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో సింగిల్ విండో అధ్యక్షులు జంగ వెంకట రమణారెడ్డి అధ్యక్షతన వార్షిక మహాసభను నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు సంఘ కార్యకలాపాలను వివరిస్తూ సంఘంలో 3374 మంది సభ్యులకు గాను వీరి వాటా ధనం 89,01,947 కేంద్ర బ్యాంకులో నిల్వ ఉన్నట్లు వివరించారు.ఇప్పటి వరకు ఇవ్వబడిన స్వల్ప, ధీర్ఘకాలిక ఋణాలు 830 సభ్యులకు గాను 8,19,21,508ఇవ్వడం జరిగినదన్నారు. ఇంకనూ రైతులు కోళ్ల పరిశ్రమ గాని పలు వ్యాపారాలకు గాని రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. సంఘ ఋణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడగలరని అధ్యక్షులు కోరినారు. సంఘం ద్వార చిగురుమామిడి, రేకొండ మరియుఇందుర్తి కేంద్రాలలో ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగినదన్నారు. ప్రస్తుతం సంఘం లాభాలు ఉన్న దృష్ట్యా రైతులందరికీ ఉపయోగ పడే విధంగా గోదాం నిర్మాణము కోసం స్థల సేకరణకు తీర్మానం చేయడం జరిగింది. శాసనసభ్యులు సతీష్ కుమార్ సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చెందడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇదే స్ఫూర్తితోని పాలకవర్గ సహాయంతో సంఘ సభ్యులు, రైతులు మండల పరిదిలోని ప్రజాప్రతినిధుల సహకారంతో సంఘంను అభివృద్ధి భాటలో నడిపిస్తామని సంఘ అధ్యక్షులు జంగ వెంకట రమణారెడ్డి మహాజన సభకు తెలియజేసినారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రామోజు రజిత-కృష్ణమాచారి,



మార్కెట్ డైరెక్టర్ కొత్త కైలాసం,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, సంఘ ఉపాధ్యక్షులు కరివేద మహేందర్ రెడ్డి, సంఘ డైరెక్టర్లు బండి లక్ష్మి, మాచమల్ల లక్ష్మి, పోతరవేని శ్రీనివాస్ యాదవ్, కూతురు రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి తిరుపతి, పెరాల లక్ష్మి, అందె స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సంఘ సభ్యులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలి

- ఎంఈఓ కే.వి. నరసింహ రెడ్డి

**హుజురాబాద్ మార్చి 25 (ప్రజామంటలు):** విద్యార్థులు మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నతమైన భావి భారత పౌరులుగా ఎదగాలని మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహారెడ్డి సూచించారు. పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో గల న్యూ కాకతీయ మోడల్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలకగా ఉపన్యాసాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ కేవీ నరసింహారెడ్డి, జిల్లా ట్రస్మా అధ్యక్షులు సంజీవరెడ్డి హాజరై లు మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి అతి ముఖ్యమైనదని, ఎస్ ఎస్ సి లో చక్కని ప్రతిభ కనబరిచి ఇంటర్, డిగ్రీ ఆపై చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేస్తూ పాఠశాలకు, సొంత ఊరికి గొప్ప పేరు తీసుకువచ్చేందుకు కృషి




చేయాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ కాకతీయ పాఠశాల కరస్పాండెంట్ బి రాజ్ కుమార్ డైరెక్టర్లు ఎం. వెంగళరావు, గోపాల్, ప్రిన్సిపల్ అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో నిరసన

**తరిగొప్పుల మార్చి 25 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని 6వ వార్డుకు చెందిన మహిళలు తాగునీటి ఎద్దడికి నిరసనగా శనివారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నాలుగు రోజులుగా వార్డులో తాగునీరు సరఫరా జరగడం లేదని వేసవి మునుపే నీటి కష్టాలు ప్రారంభమయ్యాయని మునుముందు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని వాపోతున్నారు.



## లింగంపేటలో బీటు ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేట రైతులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని



ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి లింగంపేటలో వడ్లు కొనుగోలు కేంద్రం బీటు లేనందువల్ల ధాన్యం సేకరణ సమయంలో రైతులకు ఇబ్బంది పడుతున్నారు అని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో లింగంపేటలో బీటు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చూడాలని ఎమ్మెల్యే కు వినతిపత్రాన్ని అందజేసిన లింగంపేట గ్రామ రైతులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీటు ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారు.

## విద్యా వ్యవస్థ పటిష్ఠతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ ఆధీనంలో పని చేయుచున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తరగతులు





ప్రారంభించుటకు జిల్లా పరిషత్ ద్వారా ఆమోదించబడిన అండర్ టేకింగ్ సర్టిఫికెట్స్ సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ఈరోజు జిల్లా ప్రజా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ....విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన కల్పించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామానుజన్ చార్యులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్ సామాజిక కార్యకర్త

### తాళ్లపల్లి వెంకటస్వామికి డాక్టరేట్ ప్రధానం

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** బెంగళూరులోని క్లారెస్ట్ హోటల్‌లో ఆసియా వెడిక్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ కు చెందిన సామాజిక కార్యకర్త తాళ్లపల్లి వెంకటస్వామి కి శనివారం ప్రధానం చేశారు. పబ్లిక్ రూరల్ ఎంపోర్మెంట్ సర్వీసు సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రభుత్వ,



దాతృత్వ సంస్థల సహకారం ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల యోగ క్షేమల కొరకు పాటు పడుతున్నందుకు గాను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. గత 20 సంవత్సరాలగా మహిళా, దళిత గిరిజన సాధికార కొరకు పనిచేశారు. కొవిడ్ 19 పారిశుధ్య కార్మికులకు నిరుపేదలకు సేవా కార్యక్రమాలు ఎన్నో నిర్వహించారు. కాకతీయ మహిళా మాక్స్ సభ్యులకు, సిబ్బందికి అంబేద్కర్ వాదులకు, వివిధ కులసంఘాల నాయకులకు బహుజన వాదులకు వారందరికీ ఈ సందర్భంగా వెంకటస్వామి ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామదేవతలు గ్రామాన్ని సల్లంగా సూడాలే

### సర్పంచ్ వల్లెపు అనితా రమేష్

**భీమదేవరపల్లి మార్చి 25 (ప్రజామంటలు):** మండల పరిధిలోని విశ్వనాథ కాలనీ గ్రామంలో శనివారం అర్చకుల ఆధ్వర్యంలో బొడ్రాయి పండుగ తిరుగువారాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మికత వెల్లవెరిసింది.



ఈ సందర్భంగా సర్పంచ్ వల్లపు అనిత రమేష్ మాట్లాడుతూ, తమ గ్రామాన్ని గ్రామదేవతలు చల్లగా సూడాలని అన్నారు. నూతన గ్రామపంచాయతీ అయినప్పటికీ, నిధుల కొరత ఉన్నా కూడా గ్రామంలోని ప్రతి ఒక్కరూ కష్టపడి గ్రామ దేవతలను ప్రతిష్టించుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలు నాభిశిల, పోచమ్మ, నవగ్రహాలు, ఆంజనేయ స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 16 నుండి 18 వరకు వైభవంగా నిర్వహించిన బొడ్రాయి వేడుకలకు గ్రామ ప్రజలు సమిష్టిగా పాల్గొని విజయవంతం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ బొమ్మిశెట్టి కొమురయ్య, ఉపసర్పంచ్ వల్లెపు స్వామి, ఎర్రోళ్ల రాజు, మొగిలి, కమిటీ మెంబర్ సారయ్య, వల్లేపు కొమురయ్య, జంపయ్య, దున్నపోతుల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంనకు కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నతెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి శ్రావణ్ కుమార్. దేవస్థానం సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికి, అర్చకులు ఆశీర్వచనం చేయగా, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించారు.

# ప్రజాస్వామ్యం ఇప్పుడే ప్రమాదంలో పడిందా?

దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్న ఆరోపణలు ఇప్పుడు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రధానంగా రాజకీయ పార్టీలు ఈ విషయంలో గగ్గోలు పెడుతున్నాయి. రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష పడడం.. వెంటనే లోక్‌సభ చర్యలు తీసుకుని ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడం చకచకా జరిగిపోయింది. దీనికి ముందే ఇడి, సిబిఐ దాడులపై 16 పార్టీల బృందం సుప్రీంలో ఓ కేసు వేసింది. ఈ కేసు వేసిన వారిలో ఆయా రాష్ట్రాల్లో అధికారం వెలగబెడుతున్న వారు..వెలగబెట్టిన వారు కూడా ఉన్నారు. వీరంతా తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూనే..కేంద్రాన్ని దుమ్మెత్తి పోస్తున్నారు. నిజానికి కేంద్రంలోని బిజెపి అయినా..రాష్ట్రాల్లో పాలన చేస్తున్న ప్రాంతీయ పార్టీలైనా ప్రజాస్వామ్య బద్దంగా పనిచేయడం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. ఈ విషయాన్ని దేశం, ప్రపంచం గమనించినా..ఈ పార్టీల వారు మాత్రం అంగీకరించడం లేదు. న్యాయం అన్నది రాష్ట్రానికోటి..దేశానికోటి ఉండదని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. ఈ క్రమంలో రాహుల్‌పై వేటు పడడంతో మరోమారు గ్గోలు పెడుతున్నారు. నిజానికి రాహుల్ గాంధీ పలు సందర్భాల్లో తన వాచాలత్వాన్ని చాటుకున్నారు. పదేళ్ళ యూపిఎ పాలనలో తీసుకుని వచ్చిన చట్టమే ఇప్పుడు ఆయన మెడకు చుట్టు కుంది. లాలూ ప్రసాద్ కోసం నాటి ప్రధాని మన్మోహన్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ చింపిపడేశారు. దీంతో నాటి మన్మోహన్ ప్రభుత్వం దానిని వెనక్కి తీసుకుంది. అదే ఇప్పుడు రాహుల్ మెడకు చుట్టుకుంది. మొత్తంగా ఈ అవకాశాన్ని బిజెపి బాగా ఉపయోగించుకుని.. రాహుల్ మెడకు చుట్టేసింది. అయితే ఇక్కడ ఓ విషయం మాత్రం అందరూ గుర్తించాలి. ఇది ఒక్క రాహుల్‌కే వర్తించదు. అందరికీ వర్తిస్తుంది కనుక.. ఇలాంటి కేసులను ముందుకు తీసుకుని రావాల్సి బాధ్యత విపక్షాలపై ఉంది. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందటూ గొంతు చించుకుంటున్న పార్టీలన్నీ.. ముందుగా ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న దుర్మార్గాలను చర్చించాలి. వాటిని చర్చించి అందుకు చర్యలు తీసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే అంతా కలసి కేంద్రంపై యుద్ధం చేయడానికి బలం చేకూరుతుంది. ఇకపోతే అదానీ కుంభకోణంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని, దీనిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ విచారణ జరిపించాలని, ప్రతిపక్షాలపై కేంద్ర సంస్థలతో అణిచివేత చర్యలకు స్వస్తి పలకాలని ప్రతిపక్ష ఎంపిలు, పార్టీలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అయినా కేంద్రం పట్టించుకోవడం లేదు. అలాగే దాడులపై సుప్రీం కోర్టును కూడా విపక్షాలు ఆశ్రయించాయి. అలాగే కేంద్రం కూడా రాహుల్‌పై స్పీడుగా తీసుకున్న చర్యలను సమర్థించుకుంటున్నందున...అన్ని విషయాల్లో ఇలాంటి వేగాన్ని ప్రదర్శించాలి. దేశాన్ని దోచుకున్న లలిత్ మోడీ, నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ,విజయ్ మాల్యాల గురించి దర్యాప్తును వేగవంతం చేసి..వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి. వారిని రప్పించే చర్యలను వేగవంతం చేయాలి. దేశంలో భావప్రకటనా స్వేచ్ఛ అంతమైపోయిందని, త్వరలోనే నియంతృత్వ పాలన వస్తుందని విపక్షాలు హెచ్చరిస్తున్నాయి. ప్రజల గొంతులను



అణిచివేసేందుకు ప్రభుత్వం కేసులతో ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపి స్తున్నారు. పార్లమెంట్‌లో అదానీ-హిండెన్బర్గ్ వ్యవహారం, రాహుల్ గాంధీకి జైలు శిక్ష తదితర అంశాలపై ప్రతిపక్ష పార్టీ ఎంపిలు మరింత జోరుగా ఆందోళనకు దిగారు. దీంతో ఎలాంటి చర్చ లేకుండానే సభలు వాయిదా పడ్డాయి. నిజానికి వీరంతా ప్రజా స్వామ్యం ప్రమాదంలో పడిందన్న ఆందోళన చెందుతున్న తీరులో అర్థం లేదు. ఎందుకంటే వీరే గతంలో ఇలాంటి భ్రష్టత్వానికి పాల్పడ్డారు. ముఖ్యంగా కాంగ్రెస్ దీనికి ప్రధాన కారణం. కాంగ్రెస్ పాలనలోనే ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టింది. యధారాజా తథా ప్రజా అన్న చందాన ప్రజలు, పాలకులు ఉన్నారు. దేశం ఏమయిపోతే ఏంటన్న ధోరణిలో మన జీవితం సాగిపోతోంది. ప్రతిపక్షాలు తమవరకు రాగానే ఊగిపోతున్నారు. వారి యావ అంతా అధికారం దక్కించుకోవడం లక్ష్యంగా సాగుతోంది. అందుకే అధికారం దక్కించుకున్న పార్టీలు కాంగ్రెస్ లేదా బిజెపి కావచ్చు..అధికార దుర్విని యోగానికి పాల్పడుతున్నాయి. ఈ విషయంలో మోడీ రెండాకులు ఎక్కువే చదివారు. అందుకే గతంలో తనకు జరిగిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ..పకడ్బందీగా అమలు చేస్తున్నారు. రాహుల్‌పై వెంటనే చర్యలు తీసుకున్న విధానంలో గతంలో జరిగిన పరాభవాలు దాగివున్నాయి. రాహుల్ గాంధీ అనర్హతపై కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ ఇది భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజని వ్యాఖ్యానించింది. దీనిపై న్యాయ పరంగా, రాజకీయంగా పోరాటం చేస్తామని స్పష్టం చేసింది.

రాహుల్‌గాంధీ నిజం మాట్లాడుతున్నందునే, రాజ్యాంగం కోసం, ప్రజల తరపున పోరాటం చేస్తున్నందుకే ఆయనను సభనుంచి తొలగిస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీని లోక్‌సభనుంచి బైటికి పంపించి వేస్తే తమ సమస్య పరిష్కారమవుతుందని బిజెపి అనుకొంటోందని, అయితే అది నిజం కాదని, ఎందుకంటే అదానీ వ్యవహారంపై జెపిసి వేయాలన్న డిమాండ్‌ను లేవనేత్తుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి తాము పోరాడు తూనే ఉంటామని, ఒక వేళ జైలుకు వెళ్లాల్సివచ్చినా వెళ్తామని, తమ కార్యకర్తలు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఖర్గే స్పష్టం చేశారు. నిజానికి పోరాటం అన్నది ప్రజా సమస్యలపై చేయాలి. రాహుల్ పై వేటు వేసినందుకు కాదని గుర్తించాలి. అప్పుడే విపక్ష పార్టీలకు ప్రజలమద్దతు దక్కుతుంది. ఈ విషయంలో తమను ఎవరూ భయపెట్టలేరని, తమ గొంతు నొక్కలేరని ప్రకటించాలి.

ఆదానీ కుంభకోణం కావచ్చు.. మరేదైనా కావచ్చు.. వాటన్నింటినీ ప్రజాక్షేత్రంలో ఎండ గట్టాలి. బిజెపి అక్రమాలు చేస్తుంటే ఊరూరా ప్రచారం చేయాలి. పార్లమెంటులో దారికి రాకపోతే ప్రజల్లోకి వెళ్లే అవకావం ఉందని గుర్తించాలి. అప్పుడే ప్రతిపక్షాల వాదదను కూడా ప్రజలు అర్థం చేసుకుంటారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## అమ్మోరు 'తల్లి'

భైరవకొనలో ఎత్తైన జలపాతం , ఆ జలపాతం నుండి జారువాలే నీళ్ళను తలెత్తి చూస్తే చాలు ఆకాశం నుండి గంగమ్మ నేలపైకి వస్తున్న అనుభూతి కలుగుతుంది. ఆ నీళ్లు పైపైపు నున్న అడవిలో అనేక చోట్ల తిరిగి వస్తుంటాయి. అనేక మూలికలు ,మూలకాలను కలుపుకొని వచ్చే ఆ నీళ్లు తాగడాన్ని ఒక అదృష్టంగా భావిస్తారు ఆ చుట్టుపక్కల ప్రజలు.

అక్కడి నీళ్లలో స్నానం చేసి పక్కనే ఉన్న పెద్ద నల్లని గుహలో కొలువైన భద్రకాళి మాటను దర్శించుకుని పసుపు కుంకుమలతో పూజలు చేసి



మొక్కుకుంటారు అక్కడి వారు. ప్రతి ఏడూ ఆషాడ మాసం నిండు పున్నమికి అమ్మ వారి జాతర జరుగుతుంది . ఏడూర్ల జనం అమ్మోరికి యాటలు పెట్టుకుంటారు.

ఈ సారి కూడా తిరణాల ప్రారంభమైంది.ఆ ఊరిలో ఓ మోస్తారు పొలమున్న రైతులు రంగయ్య , రాజయ్యల చేతుల మీదుగా అమ్మవారికి హారతి పట్టారు. ఎవరి మటుకు వాళ్ళు మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. రాజయ్య కూడా ఈ సారి ఓ పోతును అమ్మవారికి బలి ఇవ్వడానికి ముందుగానే సిద్ధం చేసి ఉంచాడు.

రాత్రి ఊరంతా అమ్మవారి గుహ ముందుకు చేరింది. అమ్మవారికి పెద్ద హారతి ఇచ్చారు. బలి ఇవ్వడానికి పోతును తీసుకువస్తున్నారు. దానికి పసుపు కుంకుమ పులిమి లాక్కొస్తున్నారు.అది రాలేక రాలేక మొండిగా అడుగులు వేస్తోంది. ఇంతలో పెద్ద శబ్దం బండలపై నుండి మెరుస్తున్న ఒక ఆకారం కనబడింది.

"ఎన్ని సార్లు చెప్పాలిరా మీకు నాకు కోపం తెప్పించో ద్దని"అంది ఆ రూపంలో ఉన్న అమ్మోరు. ఏమైందో తెలియక జనం బిక్క ముఖం వేసుకొని చూస్తున్నారు.

"ఏమైందమ్మ..మన్నించి చెప్పు తల్లి....శాంతించమ్మా" అంటూ హారతి పళ్లెం చేతపట్టుకొని వచ్చాడు పూజారయ్య.

"నాకు బలి సరిపోదు రా..ఇంకా కావాలి "అంది అమ్మ

"ఇంకేం ఇవ్వాలో చెప్పు తల్లి ఇచ్చుకుంటాం " అన్నాడు పూజారి.

"నేను చెపోయింది మీరు ఇవ్వరు రా "అంది అమ్మోరు

"ఎందుకివ్వము తల్లి ,చెప్పమ్మా ,కనికరించమ్మా " అన్నాడు.

"ఐతే వినండి నాకు తల్లిదండ్రులు బతికే ఉన్న పిల్లలలో ఎవరో ఒకరిని బలి ఇవ్వండి"అంది అమ్మ.

అందరిలో ఆందోళన మొదలైంది. ఎవ్వరూ కూడా తెలిసి తెలిసి తమ బిడ్డల్ని ఇవ్వడానికి సిద్ధపడలేదు.

అందరూ ఒక్కసారిగా అమ్మోరు అలా అడగడం ఏమిటి, ఆమె కూడా తల్లే కదా అలా ఎలా నర బలి కోరుతుంది అంటూ అందరూ కూడా తమ తమ బిడ్డల్ని అక్కున చేర్చుకున్నారు.

ఇంతలో అక్కడున్న రూపం మాయమైంది. ఆ వెలుగు తొలగగానే అక్కడ మాట్లాడేది ఎవరో అందరికీ తెలిసిపోయింద . అక్కడున్నది ఆ ఊరి అమ్మాయి లక్ష్మీ. అందరూ ఎందుకలా చేసావు అంటూ కసురుకుంటున్నారు.

ఇంతలో లక్ష్మీ "మీ అందరికీ ఒక్క మాట చెబుతాను మీరు మాత్రం మీ పిల్లలను ఇవ్వడానికి ఇష్ట పడలేదు కానీ నోరులేని ఆ ముగా జీవిని మాత్రం బలి ఇవ్వడాన్ని వేడుకలా చూస్తున్నారు. ఏ ఒక్కరు దాన్ని ఆపడానికి రాలేదు. మీరన్నట్టు గానే ఆమె కూడా ఒక అమ్మ , ఆమె కూడా ఎవరి ప్రాణాలు తీయడానికి ఇష్ట పడదు. మీకు నేను చెప్పింది నచ్చక పోతే దాన్ని వదిలేసి నన్ను చంపండి "అంటూ తల వంచింది.

ఆ మాటలు విన్న అందరూ తాముఎంత పెద్ద తప్పు చేశామని చెంపలేసుకొని అమ్మోరి జాతరను భక్తి శ్రద్ధలతో జీవహింస చేయకుండా చేసుకున్నారు.అది చూసి లక్ష్మీ నిండు మనసుతో అమ్మోరిని మొక్కింది.

– సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట, 8639635907

## ఇటు దేవుళ్ళు, అటు బహుజనులు ఇరకాటంలో ఆర్ఎస్ఎస్

2021లో అమెరికా చెందిన 'పూ' విశ్లేషణా సంస్థ మన దేశంలో ఒక సర్వే నిర్వహించింది. దానిలో వెల్లడైన కొన్ని అంశాలను చూస్తే ఎందుకు దేవుళ్ల కోసం రాజకీయ పార్టీలు వెంపర్లాడుతున్నదీ అర్థం అవుతుంది. 2019 నవంబరు 17 నుంచి 2020 మార్చి 23వ తేదీ వరకు మన దేశంలో 29,999 మందిని సర్వే చేసింది. వారిలో 22,975 హిందువులు, 3,330 ముస్లింలు, 1,7 82 సిక్కులు, 1,011 క్రైస్తవులు, 719 బౌద్ధులు, 109 జైనులు, 67 మంది ఏమతం లేని వారు ఉన్నారు. 2019 ఎన్నికలు జరిగిన తరువాత, జమ్మూకశ్మీర్ రాష్ట్రం, ఆర్టికల్ 370 రద్దు తరువాత జరిపిన సర్వే ఇది. విశ్లేషణలో కొన్ని అంశాలు ఇలా ఉన్నాయి. వీటిని



పరమ ప్రమాణంగా తీసుకోవాలని చెప్పటం లేదు గానీ దేశంలో నెలకొన్న ధోరణులకు ఒక సూచికగా తీసుకోవచ్చు. 2019 ఎన్నికల్లో పార్టీల వారీగా హిందువులు బిజెపికి 49 శాతం, కాంగ్రెస్‌కు 13 శాతం వేశారు. ముస్లింలలో కాంగ్రెస్‌కు 30, బిజెపికి 19 శాతం, క్రైస్తవుల్లో కాంగ్రెస్‌కు 30, బిజెపికి 10%, సిక్కుల్లో కాంగ్రెస్‌కు 33, బిజెపికి 19, బౌద్ధుల్లో బిజెపికి 29, కాంగ్రెస్‌కు 24 శాతం మంది వేశారు.

ఈ ధోరణి 2014 నుంచి ఉన్నదని చెప్పవచ్చు. అందువల్లనే ఎవరి ఓటు బాంకును వారు కాపాడుకొనేందుకు చూడటంతో పాటు హిందువుల ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు, మైనారిటీల ఓట్ల కోసం బిజెపి నేతలు వెంపర్లాడటం లేదా సంతుష్టీకరణకు పూనుకున్నారని చెప్పవచ్చు. దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ పట్ల విశ్వాసం తగ్గుతున్నదని ఈ సర్వే అంకెలు చెబుతున్నాయి. మొత్తంగా ప్రజాస్వామ్య నాయకత్వం కావాలని 46% మంది చెప్పగా దానికి విరుద్ధమైన బలమైన నేత కావాలని చెప్పిన వారు 48 శాతం మంది ఉన్నారు. హిందువుల్లో మొదటి దానికి 45 శాతం మద్దతు పలకగా రెండవ దానికి 50 శాతం మంది ఉన్నారు. మిగతా మతాల వారిలో ప్రజాస్వామిక వ్యవస్థ కావాలని కోరిన వారి శాతం 49 నుంచి 57% వరకు ఉండగా, బలమైన నేత కావాలని చెప్పిన వారు 37 నుంచి 47శాతం వరకు ఉన్నారు. బలమైన నేత కావాలని స్త్రీలు 48, పురుషులు 49 శాతం మంది కోరుకోగా ప్రజాస్వామ్యం కావాలని చెప్పిన వారు 44, 47 శాతాల చొప్పున ఉన్నారు. ఈ కారణంగానే గట్టి నిర్ణయాలు తీసుకోవటం నరేంద్ర మోడీ వల్లనే జరుగుతుందని బిజెపి వ్యూహకర్తలు అలాంటి ప్రచారాన్ని ముందుకు తెచ్చినట్లు స్పష్టం అవుతోంది. సంస్కరణలను వేగంగా అమలు జరపటం గురించి తగ్గేదే లేదని, అదానీ కంపెనీల గురించి విచారణకు అంగీకరించేది లేదన్న వైఖరి, రాష్ట్రాలకు చెందిన సాగు రంగంపై వాటితో సంప్రదించకుండా మూడు చట్టాలను రుద్దేందుకు పూనుకోవటం. ఆర్టికల్ 370ని కశ్మీర్ అసెంబ్లీలో చర్చించకుండా రద్దు వంటి వాటిని 'గట్టి నాయకుడి'లో చూడవచ్చు. చరిత్రలో జర్మన్లు హిట్లర్‌లో గట్టి నేతను చూశారు.

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యం తరువాత జనం మత వ్యవహారాల్లో రాజకీయ పార్టీల, నేతల జోక్యాన్ని సమర్ధించేవారు అన్ని మతాల్లో మూడింట రెండువంతుల మంది ఉండటం ఆందోళన కలిగించే అంశం. దీన్ని అవకాశంగా తీసుకొని కొన్ని శక్తులు నిస్సిగ్గుగా మతాన్ని రాజకీయాన్ని మిళితం చేస్తున్నాయి. మత పెద్దలమని చెప్పుకొనే వారు రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. పూ సర్వే ప్రకారం మొత్తంగా చూసినపుడు 62% మంది మత వ్యవహారాల్లో రాజకీయ పార్టీల ప్రమేయాన్ని సమర్ధించారు. హిందూ మతంలో సమర్ధించిన వారు 64% కాగా వద్దన్న వారు 29% ఉన్నారు. సమర్ధించిన వారు ఇతర మతాల్లో 59 నుంచి 42 శాతం వరకు ఉన్నారు.రాజకీయ పార్టీల ప్రమేయం ఉండకూడదని చెప్పినవారు ఇతర మతాల్లో 35 నుంచి 52% వరకు ఉన్నారు. ఈ కారణంగానే హిందుత్వ శక్తులు తమ అజెండాను అమలుచేస్తున్నాయి. ముస్లింలలో రాజకీయ పార్టీల ప్రమేయం ఉండాలన్న వారు 59% వద్దన్నవారు 35శాతం. అంటే మెజారిటీ మైనారిటీ మతాల్లో మతాన్ని ఎంతగా ఎక్కించిందీ అర్థం చేసుకోవచ్చు. మెజారిటీ మతతత్వం ఎంత ప్రమాదకరమో మైనారిటీ మతతత్వం కూడా అంతే ప్రమాదకరం. ఇక ఏ దేవుడు, దేవత పలుకుబడి లేదా ప్రభావం ఎక్కువగా ఉందో కూడా పూ విశ్లేషణలో ఆసక్తికర అంశాలున్నాయి. శివుడు 44 శాతంతో ఆలిండియా దేవుడిగా అగ్రస్థానంలో ఉండగా, హనుమాన్ 35, గణేష్ 32, లక్ష్మి 28, కృష్ణ 21, కాళి 20, రాముడు 17, విష్ణు 10, సరస్వతి 8, ఇతరులు 22 శాతంతో ఉన్నారు. చిత్రం ఏమిటంటే శ్రీరాముడి గురించి సంఘపరివార్ పెద్ద ఎత్తున ప్రచారం చేసినప్పటికీ మిగతా దేవుళ్లతో పోలిస్తే ఎక్కడా పెద్దగా ప్రభావం చూపటం లేదని పూ చెబుతోంది. మధ్య భారత్‌లో మాత్రమే పైన పేర్కొన్న తొమ్మిది మంది జాబితాలో రాముడు గరిష్ఠంగా 27 శాతంతో ఐదవ స్థానంలో ఉన్నాడు. ఉత్తరాదిన 20, తూర్పున 15, దక్షిణాదిన 13, పశ్చిమాన 12, ఈశాన్యంలో ఐదుశాతం మంది అనుచరులతో ఉన్నాడు. ఉత్తరాదిన 43 శాతంతో హనుమాన్ తరువాత 41 శాతంతో శివుడు, గణేష్ ఉన్నారు. ఈశాన్యంలో కృష్ణుడు 46 శాతం, తూర్పున 34 శాతంతో కాళి, 32 శాతంతో లక్ష్మి, పశ్చిమాన 46 శాతంతో గణేష్ అగ్రస్థానంలో ఉన్నారు. దేశంలోని మిగతా ప్రాంతాల వారితో పోలిస్తే దక్షిణాదిన ప్రాంతీయ దేవతలు గణనీయంగా ప్రభావం కలిగి ఉన్నారు. మురుగన్ 14, అయ్యప్ప 13, మీనాక్షి ఏడు శాతం మందిని కలిగి ఉన్నారు.

# "తెలంగాణకే తలమానికమైన ధర్మపురి నాటక సంస్థ"

### మార్చి 27...ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా...

తెలంగాణలోనే మొదటిదిగా, తెలంగాణకే తలమానికంగా, ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శ్రీ లక్ష్మనరసింహ నాట్య మండలి గత 85 సంవత్సరాలకు పైగా, కళామత ల్లికి ఎనలేని సేవలందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. సనాతన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు నిలయమైన ఈ క్షేత్రంలో, 1936 లో ప్రారంభమైన నాటక సంస్థ 3 తరాల నటులతో పలు పౌరాణిక



సాంఘిక చారిత్రక నాటకాలు - నాటికలు ప్రదర్శిస్తూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ప్రజాభిమానాన్ని చూర గొన్నది. గోదావరి తీరస్థ ప్రాచీన తీర్థము, పుణ్య క్షేత్రము అయిన ధర్మపురి పట్టణం, వేల సంవత్సరాల నుండి ఉజ్వల సాంస్కృతిక, వైదిక, నాగరికత, కలిగివున్న క్షేత్రంగా... ఆర్ష విద్యతో పాటు, సంగీతాది లలిత కళలకు నిలయంగా వాసికెక్కింది. తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యం అంతగా



లేక, స్తబ్దంగా ఉన్న రోజుల్లో, స్థానికుల సహకారంతో స్థాపించబడిన నాటక సంస్థ, తెలంగాణ లోనే మొదటిదిగా నిలువ కలిగింది. ఇది ప్రారంభం అయ్యే నాటికి తెలుగు భాషకు విలువ లేని "ఉర్దూ రాజభాష"గా గల నిజాం రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు... భారతీయ సంస్కృతికి వైద్యులకు కళలకు విలువ ఇవ్వని కేంద్ర ఆంగ్ల ప్రభుత్వం మరోవైపు, అననుకూల వాతావరణం ఉండేది. అయినా స్థానికుల అభిమానం, ధనం, సేవాభావం, ఈ సంస్థకు ఊపిరి పోసాయి. కీర్తిశేషులు కాసర్ల వెంకట రాజయ్య శిక్షణలో, దర్శకత్వంలో, తొలి తరం నటులు "సతీ సావిత్రి" నాటక ప్రదర్శనతో ప్రారంభించి, అనంతర కాలంలో వెను తిరిగి చూడకుండా, సుమారు పాతిక పౌరాణిక నాటకాలు... ద్రౌపతి వస్త్రాపహరణం, భక్త ప్రహ్లాద, శ్రీకృష్ణ తులాభారం, లవకుశ, భక్త రామదాసు, సతీ సక్కుబాయి, సతీ తులసి, శ్రీకృష్ణ రాయబారం, పాండవోద్యోగం వంటి అనేక నాటకాలు ప్రదర్శించారు. ఆరోజుల్లో ఈ నటులు ప్రదర్శించని పౌరాణిక నాటకమే లేదంటే అతిశయోక్తి లేదేమో. కాకెరి లక్ష్మీ కాంత శాస్త్రి, రొట్టె చంద్రశేఖరశాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రి, తెలంగాణ త్యాగయ్య చాచం కృష్ణయ్య, జగన్నగారి విశ్వనాథశాస్త్రి లాంటి ఉద్దండులు, వారి సరసన దెమ్మ బాలకృష్ణయ్య స్త్రీ పాత్ర ధారిగా తొలి తరం నటులు బహు ప్రశంసా పాత్రులు అయినారు. నాటక సంస్థ రథసారథులలో ఒకరైన కే. వీ. కేశవులు ( రాష్ట్ర మాజీ మంత్రి), 1946 లో మంచిర్యాలలో ఆంధ్ర సారస్వత పరిషత్తు మహా సభలలో, శ్రీకృష్ణ తులాభారం నాటకాన్ని ప్రదర్శింప చేయగా, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, నార్ల వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు నాటకాన్ని కాంచి, బహుధా ప్రశంసించారు. తర్వాత కాలంలో దేవులపల్లి రామానుజరావు, కాళోజీ నారాయణరావు, పివి నరసింహారావు, స్థానం నరసింహారావు లాంటి మేధావుల ప్రశంసా పాత్రమైంది. స్థానిక దైవం లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలలో, ప్రత్యేక ఓపెన్ థియేటర్ లో ప్రదర్శిత నాటకాలకు జనం టిక్కెట్టు కొని మరీ చూసేవారు. ఆ రోజుల్లోనే సొంత నాటక ప్రదర్శన శాల ఉండేది. రకరకాల సీనరీ పరదాలు, మేకప్ సామగ్రి, గదలు, కిరీటాలు, ఉయ్యాలలు, నిచ్చెనలు, ఫైర్ వర్క్స్, వగయిరా సకల హంగులతో అట్టహాసంగా ఉండేది. మొదటి తెరపై భారతమాత చిత్రపటం కలిగి ఉన్న ఈ సంస్థ ఆ రోజుల్లో పెద్ద సాహసమే చేసింది. ఎందుకంటే ఇది రాజ ద్రోహం కిందకు వచ్చేది. ఫైర్ వర్క్స్ లో యముని రాక, నారదుని మబ్బుల్లో ప్రయాణం, శిశు పాలుని శిరచ్ఛేదం, ప్రహ్లాదుని అగ్నిగుండంలో వేయడం, ద్రౌపదికి కృష్ణుడు చీరలు అందించడం, వంటి ఎన్నో అద్భుతాలను కశో జ్జల శివరామయ్య పర్యవేక్షణలో చూపారు. రెండవ తరం నటులు



దశాబ్దకాలం ప్రదర్శన ఇవ్వగా, నాటి సీనియర్ నాయకులు దాద గారి కిషన్ రావు నిర్వహణలో, సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలకు ప్రారంభ నిధుల సేకరణ గావించారు. గయోపాఖ్యానం నాటకం తెలంగాణ లోని చాలా ప్రాంతాల్లో రొట్టె విశ్వనాథశాస్త్రి, గుండయ్య శాస్త్రి, పెండ్యాల శంకర్, ఓజ్జల రామచంద్రం, నరసింహా చారి, గుండి హనుమాన్లు, భోగం పురుషోత్తం వంటి మేటి నటులతో ప్రదర్శించారు. మూడవ తరంలో పౌరాణిక నాటకాలతో పాటు వీరపాండ్య కట్ట బొమ్మన, వీర కాపయ, నాగమ నాయకుడు లాంటి చారిత్రక నాటకాలు పెక్కు సాంఘిక నాటకాలు ప్రదర్శనలను కొనసాగిస్తున్నారు. 1984 లో జిల్లా కలెక్టర్ కె ఎస్ శర్మ, 1991 లో కలెక్టర్ బన్వర్ లాల్ ఆహ్వానం మేరకు, వారి సమక్షంలో కరీంనగర్ కళాభారతిలో ప్రదర్శనలిచ్చి బహుమతులు అందుకున్నారు. 1989 లో తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించిన, సాంప్రదాయ పద్య నాటక పోటీలలో సూర్యాపేటలో "కట్టబొమ్మన" ప్రదర్శించారు. 2016లో వరం గల్‌లో, వేణుమాధవ్ ఆడిటోరియంలో... అనంతరం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో.. ప్రదర్శన ఇవ్వడం జరిగింది. నిధులు ప్రోగు చేసి సొంత సామగ్రిని సమకూర్చు కున్నారు. ప్రస్తుత నటులలో కొందరు వీడియో, చలన చిత్రాలలో అవకాశాలు పొందారు. విద్యావేత్త విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగనభట్ల నరసయ్య, బహుముఖ ప్రజ్ఞాశాలి, నటులు కొరిడె నరహరిశర్మ, కాకెర్ల దత్తాత్రేయ, ఎస్ రామకృష్ణయ్య, మునిగాల కిషన్ తదితరులు చారిత్రక నటులుగా మిగుల గుర్తింపు పొందారు 1993 లో తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పేర్వారం జగన్నాథం ద్వారా నిధులు పొంది, స్వర్ణోత్సవాలు జరిపి, గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ దర్శకులు దివంగత బి. ఎస్. నారాయణ చేత కళాకారులకు సన్మానాలు చేయించారు. సావనీర్ విడుదల చేశారు. 1955 లో ఈ సంస్థ కళాకారులకు ఆంధ్ర నాటక పరిషత్తు 1983 లో ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ కాకర లక్ష్మీకాంత శాస్త్రికి, పెండ్యాల సీతారాములకు ఘనంగా సత్కారం చేశాయి. స్థానిక డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య నాటక రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా గ్రామీణ కళా జ్యోతి అవార్డు లభించింది. నలుగురు వృద్ధ కళాకారులకు గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పథకాలను మంజూరు చేసింది. ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా కళామతల్లికి సేవ చేస్తూ సాంప్రదాయక పద్య నాటకాలను బ్రతికిస్తున్న అపురూప అరుదైన నాట్యమండలి 2017 ఏప్రిల్ 2,3 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి, నాటి ప్రభుత్వ చీఫ్ విప్, నేటి రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, బీసీ కమిషన్ చైర్మన్ బీ. ఎస్.రాములు తదితర ప్రముఖులు హాజరు కాగా, 80 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు.

ప్రస్తుతం నరహరి శర్మ ఆధ్వర్యంలో, నర్సయ్య పర్యవేక్షణలో, దత్తాత్రి నిర్వహణలో, రామకిష్టయ్య, చంద్రమౌళి, వెంకట రమణ, కిశోర్, మహేందర్, సురేశ్, బాలకృష్ణ, శేఖర్, నర్సింహమూర్తి, జన్మంచి నరసయ్య, వంశీ కృష్ణ, నరహరి, అమర్, అనిల్, శ్రీనివాస్, రాంకిషన్ లకు తోడు కాకెరి అరుణ, సంగనభట్ల ప్రతిభ తదితరులు స్త్రీ పాత్రలను పోషిస్తూ, పౌరాణిక చారిత్రక నాటకాల ప్రదర్శనలను కొన సాగిస్తున్నారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# నేడు లోహా పట్టణంలో బిఆర్ఎస్ సభ

### భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీ నేతలు
### మహాలో పార్టీ విస్తరణకు సన్నాహాలు

**ఆదిలాబాద్,మార్చి25(ప్రజామంటలు):** బిఆర్ఎస్ వివిధ రాష్ట్రాల్లో పాగా వేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికీ బీదర్‌లో సభ నిర్వహించిన అనంతరం అక్కడ జోష్ నింపింది. తాజాగా భారీగా జనాలను తరలించే ఏర్పాట్లు చేశారు. బైల్ బజార్‌లో 15 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణం ముస్తాబయ్యింది. ప్రధాన రహదారులను గులాబీ తోరణాలు, భారీ హోర్డింగులతో ముస్తాబు చేసారు. బహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లను ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే షకీల్, బీఆర్ఎస్ మహారాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు మాణిక్‌రావు కదం, కంధార్ మాజీ ఎమ్మెల్యే



మహారాష్ట్ర నాందేడ్ జిల్లా కంధార్ నియోజకవర్గం లోహా పట్టణంలో ఆదివారం సభకు ఏర్పాట్లు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి.



శంకరన్న దోంగడె, కన్నాడ్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ జాదవ్ తదితరులు పర్య వేక్షిస్తున్నారు. పట్టణంలో కాంగ్రెస్, బీజేపీ, శివసేన కాకుండా మరే పార్టీ కూడా ఈ స్థాయిలో సభను నిర్వహించలేదు. దీంతో సభా ఏర్పాట్లను చూసి స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. బీఆర్ఎస్ నేతలు బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూనే మరోవైపు తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో కలియ తిరిగారు. పర్భణి, లాతూర్, నాందేడ్ లోక్‌సభా నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఊరూరా ముమ్మర ప్రచారం చేసారు. ముఖ్యంగా కంధార్, లోహా, కన్నాడ్, డెగులూర్, పూర్ణా, గంగాఖేడ్, ముద్ఖేడ్, పత్రి, పాలా, చందోలి, చౌక్, మన్వర్, అహ్మదాపూర్, ధర్మాబాద్, బిలోలితోపాటు ఇతర నియోజకవర్గాలు, తాలూకాలను చుట్టివస్తూ.. అక్కడివారితో ముచ్చటించి వారిని సభకు ఆహ్వానిం చారు. తెలంగాణ పథకాలు, అభివృద్ధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. 26న నిర్వహించే సభకు భారీగా తరలిరావాలని కోరారు. ఇదిలా ఉండగా, బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులకు గ్రామగ్రామాన ప్రజలు నీరాజనం పలుకు తున్నారు. లోహా సభ ఏర్పాట్లు ముగింపు దశకు చేరుకొన్నాయని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. కంధార్ లోహా పట్టణ వాసులతోపాటు పర్భణి, లాతూర్, నాందేడ్ జిల్లాల్లోని అన్ని నియోజక వర్గాల ప్రజలు తెలంగాణ సాధిస్తున్న అభివృద్ధితో తమ అభివృద్ధిని పోల్చి చూసుకొంటున్నారని, అనతికాలంలోనే కేసీఆర్ పాలనలో తెలంగాణలో అన్ని రంగాల్లో వచ్చిన మార్పులను చూస్తూ ఆశ్చర్య పడుతున్నారని వివరించారు. తెలంగాణలో అమలవుతున్న పింఛన్లు, రైతు బంధు, రైతు బీమాలాంటి పథకాలు తమకూ కావాలని ఇక్కడి ప్రజలు కోరుకొంటున్నట్టు చెప్పారు. బీఆర్ఎస్‌కు మరాఠా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు.

## రాహుల్‌పై అనర్హత వేటు దారుణం

### బొమ్మలరామారంలో కోమటిరెడ్డి నిరసన

**భువనగిరి,మార్చి25(ప్రజామంటలు):** రాహుల్ గాంధీపై అనర్హత వేటు చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని.. న్యాయం కోసం పోరాటం చేస్తా మని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయటాన్ని నిరసిస్తూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా



బొమ్మలరామారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశమని వ్యాఖ్యానించారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. భారత్ జోడో యాత్రలో కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారని చెప్పారు. ఈ యాత్రలో రాహుల్ గాంధీ 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని వెంకట్ రెడ్డి తెలిపారు. పాదయాత్రలో రాహుల్ గాంధీ ఎక్కడ రాజకీయాల గురించి మాట్లాడలేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఉత్తరాదిలో ఉన్న మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద కూడా టీ షర్టు వేసుకుని పాదయాత్ర చేశారన్నారు. ఎన్నికల సమయంలో రాహుల్ ఒక మాట అంటే దాని మీద కోర్టు తీర్పు ఇచ్చిందని. నెలరోజుల సమయం ఇచ్చి.. వెంటనే స్పీకర్ అనర్హత వేటు వేయటం సరికాదన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడం కోసం మోడీ ఈ చర్య తీసుకున్నారని విమర్శించారు వెంకట్ రెడ్డి. గతంలో తనను కూడా డిస్క్ క్వాలిఫై చేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబానికి పదవుల లెక్క కాదని.. ప్రధానమంత్రి అవకాశం వచ్చినా సోనియా గాంధీ ఒక ఆర్థిక వేత్తను ప్రధానిగా చేశారన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలు అన్నం తింటున్నారంటే సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ లాంటి నాయకులు చలవే అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొనియాడారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన

### తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కారన్న వివేక్

**హైదరాబాద్,మార్చి25(ప్రజామంటలు):** రాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్ రాక్షస పాలన కొనసాగిస్తున్నారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు



వివేక్ వెంకటస్వామి అన్నారు. తెలంగాణ తెచ్చుకుంది రాష్ట్ర ప్రజల కోసమా? కల్వకుంట్ల ఫ్యామిలీ కోసమా? అని ప్రశ్నించారు. నీళ్లు కేసీఆర్ ఫామ్ హౌజ్‌కు, నిధులు ఆంధ్రా కాంట్రాక్టర్లకు, నియామకాలు కేసీఆర్ కుటుంబ సభ్యులకు వెళ్లాయని విమర్శించారు.ఏ కార్యక్రమం జరిగినా కేటీఆరే వెళ్లి శంకుస్థాపన చేస్తున్నారని.. పేపర్ లీక్ కేసులో కూడా కేటీఆరే బాధ్యత తీసుకోవాలని అన్నారు. కేసీఆర్, కేటీఆర్.. వాళ్ల పైరవీదారులకు ఉద్యోగాలు రావాలనే పేపర్ లీక్ చేశారని ఆరోపిం చారు. 30 లక్షల నిరుద్యోగులకు లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్.. దేశంలోనే నంబర్‌వన్ అవినీతి ముఖ్యమంత్రి అని వివేక్ వెంకటస్వామి ఆరోపిం చారు. ఈ అవినీతి ముఖ్యమంత్రికి సరైన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు మంత్రులకు అపాయింట్‌మెంట్ ఇవ్వ కుండా నియంతృత్వ పాలన చేస్తున్నారని విమర్శించారు. నిరు ద్యోగ భృతి ఇవ్వడానికి నిధులు లెవ్వు కానీ..కాళేశ్వరం కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డికి లక్ష కోట్లు దోచిపెట్టిండని ఆరోపించారు.

## పిల్లలకు అనారోగ్యం

### తట్టుకోలేక విషమిచ్చి ఆత్మహత్య చేసుకున్న దంపతులు

**హైదరాబాద్,మార్చి25(ప్రజామంటలు):** కుషాయిగూడ పరిధిలో దారుణం జరిగింది. ఓ ఇద్దరు సాఫ్ట్‌వేర్ దంపతులు తమ ఇద్దరు పిల్లలను చంపి.. అనంతరం ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద ఘటన కుషాయిగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని కందిగూడలో చోటు చేసు కుంది. కందిగూడలోని ఓ అపార్ట్‌మెంట్‌లో సతీష్, వేద అనే ఇద్దరు దంపతులు నివాసముంటున్నారు. వీరిద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. ఈ దంపతులకు నిషికేత్(9), నిహాల్(5) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే ఇద్దరు పిల్లల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. పిల్లల బాధలను కళ్లారా చూడలేక దంపతులు ఈ దారుణానికి ఒడిగట్టారు. పిల్లలకు ముందుగా పొటాషియం సైనేడ్ ఇచ్చి, ఆ తర్వాత దంపతులిద్దరూ కూడా అదే సైనేడ్‌ను తీసుకున్నారు. దీంతో నలుగురు చనిపోయారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణలో పల్లెల పురోభివృద్ధి

### గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు
### ఉపాధి పథకాన్ని ఎత్తేసే కుట్రలో కేంద్రం
### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెల్లడి

**జనగామ,మార్చి25(ప్రజామంటలు):** ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోని తెలంగాణ పల్లెలు నేడు స్వపరిపాలనలో సంపూర్ణ



అభివృద్ధిని సాధిస్తున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ నేతృత్వంలో గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నారని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం మీద కక్షతో వ్యవహరిస్తున్నదని మంత్రి దయాకర్ రావు మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం లో 13 కోట్ల పనిదినాలను 7 కోట్లకు తగ్గించిందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేయాలని కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నదని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అనాలోచితంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఏప్రిల్ 24 జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా తొమ్మిది కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన జనగామ జిల్లాలోని 36 గ్రామ పంచా యతీలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలు, సర్పంచుల మధ్య పోటీ తత్వం పెరిగి, మరింత అభివృద్ధి జరగాలన్న సంకల్పంతో వివిధ ప్రామాణిక సూచికల ఆధారంగా ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేశామన్నారు. గతంలో నిధులు లేక సర్పంచులు అనేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తాగునీరు, కరెంటు, పంచా యతీ భవనాలకు కిరాయిలకు కూడా నిధుల కొరత ఉండేదని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా నీరందిస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీకి నర్సరీలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దామాలు, రైతు కల్లాలు, రైతు వేదికలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేశామన్నారు. గ్రామాల అభివృద్ధితో



జాతీయ స్థాయిలో తెలంగాణ గ్రామాలకు అవార్డులు వస్తున్నాయని వివరించారు. పల్లెప్రగతి ద్వారా తెలంగాణ రాష్ట్రం 15 వేల కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు ఇచ్చామని తెలిపారు. పంట నష్టం పరిహారం కింద కేంద్రం ఎకరాకు 3 వేలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ రైతులకు పంట నష్టపరిహారం కింద రూ. 10 వేలు ఇస్తుంటే విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ తాటికొండ రాజయ్య, ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి, జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శివ లింగయ్య ,అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, డీఆర్‌డీవో రామిరెడ్డి, అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌పై అనర్హత వేటు దారుణం

### బిజెపి దాష్టీకాలకు పరాకాష్ట : ఇంద్రకరణ్

**నిర్మల్,మార్చి25(ప్రజామంటలు):** రాహుల్ గాంధీపై పార్లమెంట్ అనర్హత వేటువేయడాన్ని అటవీ పర్యావరణ, న్యాయ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.



బిజెపి దాష్టీకాలు పెరిగాయని, విపక్ష పార్టీలపై కక్షసాధింపు ధోరణితో కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. నిర్మల్ నియోజకవర్గం సోన్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యా లను ఎండగడుతూ ప్రశ్నించే గొంతు నొక్కేందుకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందని ఆరోపించారు. కోర్టు తీర్పు ఇచ్చిన 24 గంటల లోపే ఈ నిర్ణయాన్ని ప్రకటించడం దారుణమన్నారు. ఇది అప్రజాస్వామికమని ఇలాంటి చర్యలు ప్రజా స్వామ్యాన్ని బలహీనపరుస్తుందని అన్నారు. ఇలాంటి అమానుష చర్యలను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండిం చాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు సోన్ మండల కేంద్రం లోని రాజ రాజేశ్వర స్వామి శివాలయాన్ని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సందర్శించారు. శివాలయం లో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజ్యాంగ నిర్మాణ డా బి ఆర్ అంబేద్కర్, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాలకు మంత్రి నివాళు లర్పించారు.

## అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రానికి అవార్డులు

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి,మార్చి25(ప్రజామంటలు):** తెలంగాణలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రానికి జాతీయ అవార్డుల వెల్లువ కొనసాగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో దీన్ దయాళ్



ఉపాధ్యాయ సతత్ పంచాయతీ వికాస్ పురస్కారం క్రింద తొమ్మిది అంశాల్లో ఎంపికైన పంచాయతీలకు జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలకు అవార్డులను ప్రదానం చేశారు. మంత్రి మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధుల సమష్టి కృషి ఫలితంగా గ్రామాల అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రారంభించిన పల్లె ప్రగతి వల్ల రాష్ట్రంలోని పల్లెల స్వరూపం పూర్తిగా మారిపోయిందని తెలిపారు.ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్ నిర్మాణం, ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ, కంపోస్ట్ షెడ్డు, నర్సరీ, వైకుంఠధామం నిర్మాణం వంటి వసతులు ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వివరించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో 20 ఉత్తమ గ్రామ పంచాయతీలను ప్రకటిస్తే అందులో 19 గ్రామ పంచాయతీలు తెలంగాణ రాష్ట్రానికి చెందినవి కావడం గర్వకారణమని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలు రాష్ట్రంలోనే టాప్ 3 లో ఉంటున్నాయని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, కమిషన్ సభ్యురాలు కటారి రేవతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ రేణుక, ఎంపీడీవోలు, సర్పంచ్లు, జడ్పీటీసీలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తరచూ నగరంలో అగ్నిప్రమాదాలు

### నిబంధనలు పాటించని ఆస్పత్రులకు నోటీసులు

**హైదరాబాద్,మార్చి25(ప్రజామంటలు):** తరచూ నగరంలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలతో జీహెచ్ఎంసీ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. అగ్నిమాపక నిబంధనలు పాటించని పలు ఆసుపత్రులు, మాల్స్ కు జీహెచ్ఎంసీ ఈవీడీఎం నోటీసులు అందించింది. ఆసుపత్రులు, కమర్షియల్ కాంప్లెక్సులు, గోదాములు, సిలిండర్ స్టోర్స్, ఫార్మా, ఎ÷-లాస్టిక్, రబ్బర్ దుకాణాలకు నోటీసులు అందించారు. నగరంలోని మొత్తం 23 దుకాణాలు, మాల్స్ కు నోటీసులు జారీ చేశారు. అమీర్ పేట్ లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్, సికింద్రాబాద్ షాపర్స్ స్టాప్, మినర్వా కాంప్లెక్స్ యజమాన్యానికి నోటీసులు అందించారు. చంద్రాయణగుట్ట రిలయన్స్ స్మార్ట్, కవాడిగూడలోని ఎన్టీపీసీ బిల్డింగ్, ఈసీఐఎల్ లోని తులసి హాస్పిటల్ కు నోటీసులు జారీ చేశారు. సెల్లార్ లో ఎమ్జ్గ÷న్సీ దారులు తెరచి ఉంచాలని నోటీసులు అందించారు. మూడు రోజుల్లో అన్ని సరిచేసుకోకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించించారు ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి.

## ఇస్రో మరో భారీ ప్రయోగం

### నేడు కక్ష్యలోకి ఎల్వీఎం-3 రాకెట్

**బెంగళూరు,మార్చి25 (ప్రజామంటలు):** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో భారీ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. శాస్త్రవేత్తలు 26న ఆదివారం షార్ నుండి ఎల్వీఎం-3 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. ఎల్‌వీఎం-3 వాహకనౌక ద్వారా 36 ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు కౌంట్ డౌన్ మొదలైంది. గురువారం నిర్వహించిన రిహార్సల్స్ విజయవంతం



అయ్యాయి. దీంతో ఆదివారం ఉదయం ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టనుంది. మొదటి విడతలో 36 ఉపగ్రహాలను గతేడాది అక్టోబరు 23న ఇస్రో విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. తాజాగా 36 ఉపగ్రహాలను ఎల్‌వీఎం-3 రాకెట్ ద్వారా కక్ష్యలోకి పంపనున్నారు. 5,805 కేజీలు బరువు కలిగి ఉన్న 36 ఉపగ్రహాలను 450 కి.మీ. ఎత్తులో ఉన్న లో ఎర్త్ ఆర్బిట్ లోకి పంపనున్నారు. 36 వన్‌వెబ్ ఉపగ్రహాలతో కూడిన మొదటి బ్యాచ్‌ను గత ఏడాది అక్టోబర్ 23న శ్రీహరికోట నుండి విజయవంతంగా ప్రయోగించింది.

## అదనపు కట్నం కోసం వేధింపులు

### భార్య ఆత్మహత్య కేసులో వ్యక్తికి ఏడేళ్ల జైలు

**హైదరాబాద్,మార్చి25(ప్రజామంటలు):** అదనపు కట్నం కోసం వేధించి భార్య ఆత్మహత్యకు కారణమైన వ్యక్తికి మేడ్చల్- మల్కాజిగిరి సెషన్ కోర్టు ఏడేళ్లు జైలు శిక్ష విధించింది. ఉప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం బుచ్చిరాజుపాలెంకు చెందిన జయలక్ష్మితో అదే ప్రాంతానికి చెందిన వేదువాక సురేశ్(42)కు 2011లో పెండ్లి జరిగింది. ఏడాది తర్వాత వారికి ఒక బాబు పుట్టాడు. పెండ్లి టైంలో కట్నం కింద రూ.10 లక్షలు నగదు, 5 తులాల బంగారం తీసుకున్న సురేశ్, బాబు పుట్టాక అదనపు కట్నం కోసం భార్యను వేధించడం మొదలుపెట్టాడు. తట్టుకోలేక పోయిన జయలక్ష్మి 2014 జులై14న ఇంట్లో ఉరివేసుకుంది. అల్లుడి వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి జగన్నాథం పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు సురేశ్‌ను అరెస్టు చేసి రిమాండు తరలించారు. కొద్దిరోజుల తర్వాత సురేశ్ బెయిల్ పై విడుదలై బయటికి వచ్చాడు. పూర్తి విచారణ అనంతరం ఉప్పల్ పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి సెషన్స్ కోర్టు జడ్జి రఘునాథరెడ్డి శుక్రవారం సురేశ్‌కు ఏడేళ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

### వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో
## నలుగురు దుర్మరణం

### ఖమ్మంలో ఇద్దురు, సూర్యాపేటలో ఇద్దరు మృతి

**హైదరాబాద్,మార్చి25(ప్రజామంటలు):** సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాముల వద్ద ట్రాక్టర్‌ను ఓ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఆకుపాముల వద్ద జాతీయ రహదారిపై కొందరు కూలీలు మొక్కలు కట్ చేస్తున్నారు. ఈ క్రమంలో వేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టి వారిపైకి దూసుకెళ్లింది. దీంతో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఘటనలో ఖమ్మంలో ఓ బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో మోటారుసైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు చనిపోగా, మరొకరు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. మృతులను మేడిపల్లికి చెందిన శివరామకృష్ణ, ఉదయ్‌కుమార్‌గా గుర్తించారు. క్షతగాత్రుడిని దవాఖానకు తరలించారు. ఈ ప్రమాద ఘటనలపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ఉపాధి కూలీల నుంచి
## వెండి నాణాలు స్వాధీనం

**కరీంనగర్,మార్చి25(ప్రజామంటలు):** తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తుండగా కూలీలకు వెండి నాణెలిలు ఉన్న



గురిగి ఒకటి దొరికాయి. కూలీలు గురిగిని పగలగొట్టి నాణెళిలను పంచుకున్నారు. ఈ విషయం తెలిసిన అధికారులు, తహసీల్దార్ గ్రామంలో ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశానికి చేరుకుని విచారణ చేపట్టారు. నాణెళిలు ప్రభుత్వానికి అప్పగించాలని కూలీలను తహసీల్దార్ ఆదేశించారు. గురిగిలో మొత్తం 27 వెండి నాణెళిలు దొరికినట్టు ఉపాధి హామీ కూలీలు చెప్పారు. కూలీల దగ్గర నుంచి నాణెళిలను స్వాధీనం చేసుకున్న అధికా రులు.. దొరికిన నాణెళిలు మీర్ మహబూబ్ అలీ నవాబ్ ఖాన్ కాలంలో 1869 నుంచి 1911 వరకు చలామణిలో ఉన్నట్లు పురావస్తు శాఖ గుర్తించింది.



హుజురాబాద్ నియోజకవర్గంలో వీణవంక మండలంలో నర్సింగాపూర్ లో కరీంనగర్ బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మద్దురి సమ్మిరెడ్డి కి రూ. 1,00,116 కళ్యాణ లక్ష్మి చెక్కును నేరుగా లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్ళి అందించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

## విరిగిన సూచిక బోర్డు

**రాయికల్ మార్చి 25 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని భూపతిపూర్, మూటపెల్లి మూలమలుపు వద్ద ఏర్పాటుచేసిన సూచిక బోర్డు విరిగిపోవడంతో ఇతర



గ్రామాల నుండి ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు సూచిక బోర్డును పరిశీలించి చూస్తే కానీ గ్రామాల పేర్లు కనిపించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే మండలంలో విరిగిన సూచిక బోర్డు లతో పాటుగా, రాయికల్ నుండి కోరుట్ల వెళ్లే రహదారి మార్గంలోని రోడ్డు డ్యామ్ మరమ్మత్తులు చేసే రోడ్డుకు ఇరువైపులా రహదారి మల్లింపు సూచిక బోర్డులను, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

## విభజన హామీలను నెరవేర్చాలని ప్రజా పోరు

**ఎల్కతుర్తి మార్చి 25 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి సీపీఐ యాత్రలో భాగంగా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని మొలుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఈ



ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పాదయాత్రలో ఎల్కతుర్తి మండలం నుండి నాయకులు పాల్గొనడం జరిగింది సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు సిపిఐ జిల్లా సభ్యులు కామర వెంకటరమణ, మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజకుమార్, మండల కార్యవర్గ సభ్యులు నిమ్మల మనోహర్, గడ్డం రాజనర్సు గడ్డం లలిత మంత్రిపల్లి తిరుమల, మేకల విజయ, కందుల కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి జోగు సంబరాల్లో జెడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్.

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల సోమన్ పెల్లి గ్రామ గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ జోగు సంబరాల్లో భాగంగా



జిల్లా జెడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ నివాసంలో జోగు ఎత్తడం జరిగింది. అనంతరం ఎల్లమ్మ తల్లికి ఒడుబియ్యం సమర్పించి దివేనలు తీసుకున్న జెడ్పీ చైర్పర్సన్ దంపతులు దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగం అరుణ అంజయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు వెంకన్న గౌడ్, సింగం శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ళ సుమన్ గౌడ్, నేరెళ్ల లింగగౌడ్, నేరెళ్ల సత్తన్న గౌడ్, సింగం రాములు గౌడ్, గౌడ సంఘం పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా

## యువజన కాంగ్రెస్ నిరసన

**పాల్గొన్న భీమదేవరపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు**

**భీమదేవరపల్లి మార్చి 25 (ప్రజామంటలు):** జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల సురేష్ సారథ్యంలో రాహుల్ గాంధి పైన తప్పుడు సాక్షాలు సృష్టించి 2 ఏళ్లు జైలు శిక్ష పడేటట్లు చేసిన కేంద్రం ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ హన్మకొండ జిల్లా చింతల్




బుక్ స్టాల్ జంక్షన్ రోడ్ దిగ్బంధం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు అరెస్ట్ చేసి హన్మకొండ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొక్కల ప్రమోద్, రాంపూర్ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, 7వ డివిజన్ యూత్ అధ్యక్షుడు షేక్ హసన్,10 వ డివిజన్ యూత్ అధ్యక్షుడు బక్కి అఖిల్, 4వ డివిజన్ యూత్ అధ్యక్షుడు వీరగంటి సంజయ్, 54 వ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాగరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బన్నీ సాయిరాజ్, చందు పుణ్ణం, గణపాక అలెగ్జాండర్, ప్రకాష్, శ్రీకాంత్, మణి, ప్రేమ్, రజినీకాంత్, వినయ్, అశోక్, రవి, అనిల్, శివ, రాజు, విజయ్, అమర్, డేవిడ్, అరవింద్, శ్రవణ్, శివమణి, శ్రీనిద్, వరుణ్, విశాల్, సాయి కిరణ్, నవీన్, సుమన్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో నిరంకుశ పాలన..

- రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు ప్రజాస్వామ్యానికే చీకటి రోజు
- ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రతిపక్షాలు లేకుండా కుట్ర.
- రాహుల్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణుల ధర్నా
- సభ్యత్వం రద్దు.. ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు..
- మోడీకో హటావో.. దేశ్ కో బచావో..
- ప్రజాస్వామ్యంతో చెలగాటమా ఖబర్దార్.. ఖబర్ధార్..అంటూ నినాదాలు..
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ..
- తహసీల్ చౌరస్తా వద్ద రోడ్డు పై బైటాయింపు..
- పీఎం మోడీ దిష్టి బొమ్మ దహనం

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు):** రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇందిరా భవన్ నుండి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు పట్టుకుని, తహసిల్ చౌరస్తా వరకు కేంద్ర ప్రభుత్వానికి నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలివెల్లారు. అనంతరం రోడ్డు పై భైటాయించారు. మోడీ కి హటావో, దేశ్ కో బచావో ,బీజేపీ డౌన్ డౌన్.. మోడీ డౌన్ డౌన్.. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్.. రాహుల్ గాంధీ జిందాబాద్. నినాదాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని యావత్ భారత దేశం ఖండిస్తోంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న పాలకులకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతూ,ప్రజా స్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తున్నారని విమర్శించారు. భారత దేశ ప్రజల ఆస్తులను తన ఆప్త మిత్రుడు అదానికి దోచి పెడుతూ, ప్రశ్నించే వారి పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారనీ ద్వజమెత్తారు. అధికారం కోసం కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ, మత విద్వేషాలను రెచ్చగోడుతూ పబ్బం గడుపుకుంతున్నరని ద్వజమెత్తారు. రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేసినా ప్రజల పక్షాన, ప్రభుత్వ వ్యతిరేక విధానాల పై పోరు ఆపబోరని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా సభ్యత్వం రద్దు చేశారు. ప్రజలకు అండగా ఉండేందుకు రాహుల్ గాంధీ ఉంటారు. పార్లమెంట్ లో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు, రద్దు చేశారని విమర్శించారు. దేశంలోనే అత్యధిక మెజార్టీ తో గెలిచిన రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడం సిగ్గు చేటు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరా గాంధీ చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కాపాడెందెందుకు కృషి చేశారు. శాంతిని నెలకొల్పేందుకు రాజీవ్ గాంధీ ఉగ్రవాదులకు బలి అయ్యారు. దేశ సమగ్రతను కాపాడటం బాధ్యతగా. రాహుల్ గాంధీ భారత జాతిని ఏకం చేసేందుకు జో డో యాత్ర చేపట్టారు. కుల, మతాలకు అతీతంగా భారత్ జో డో యాత్ర కన్యకుమారి నుండి, కాశ్మీర్ వరకు భారత జాతిని ఏకం చేశారు. యూపీఏ పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం రూపొందించాం. దేశంలోని కోట్లాది వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలి. ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ప్రవేశపెట్టాం. పేదలకు పట్టెడు అన్నం పెట్టేందుకు ఎఫ్ సీ ఐ ఏర్పాటు చేసినాము. నిరుపేదల ఆకలి తీర్చాం. ఆహార భద్రత చట్టం తెచ్చాము. ప్రతి రైతు కు కనీస మద్దతు ధర కల్పించి, అమలు చేశామని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. పేదవాడి అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తామని చెప్పి మోడీ అధికారంలోకి వచ్చారు. అవినీతికి పాల్పడి విదేశాలకు



పారిపోయిన లలిత్ మోడీ, నీరవ మోడీ ఎందుకు రప్పించలేకపోయారు అని నిలదీశారు. దేశ సంపదను కొల్లగొట్టి విదేశాలకు పారిపోవడం నిజం కాదా అని నిలదీశారు. ఆర్థిక నేరస్తులను ఎందుకు రప్పించలేకపోతున్నరు ఇది మోడీ వైఫల్యం కాదా అని నిలదీశారు. దేశంలోని రోడ్ల నిర్మాణం, విమానాలు, ఓడరేవులు, బొగ్గు గనుల నిర్వహణ ను అదానికి కట్టపెడుతున్నరు. భోగస్ కంపెనీలతో దేశ సంపదను కొల్లగొట్టడుతు ప్రధాని అండదండలతో నేరాలకు పాల్పడితే, ప్రశ్నిస్తే తప్పా అని ప్రశ్నించారు. ఆర్థిక నేరాలపై జెపిసి వేయాలని ఒత్తిడి చేస్తే, రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని కుట్ర పూరితంగా రద్దు చేశారు. రాహుల్ గాంధీకి వేసిన శిక్ష నైతిక విలువలకు సంభందించి కాదు. 24 గంటల్లో సభ్యత్వం రద్దు చేయడం దేశ నిరంకుశ పాలనకు నిదర్శనం. పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేస్తే.. రాహుల్ గాంధీ గొంతు ను ఆపలేరు. భారత ప్రజాస్వా మ్యాన్ని రక్షించేందుకు ఏ త్యాగానికైనా సిద్దం. భారత ప్రజా స్వామ్య నికి చీకటి రోజు..130 కోట్ల జనాభాకు 150 కోట్ల లక్షల కోట్లు అప్పు చేసి, ప్రతి భారతీయుడిపై 1,25,000 భారం వేశారు. పుట్టబోయే ప్రతి బిడ్డపై అప్పుల భారం వేసిన ఘనత మోడీ దే అని అన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగ భూషణం, బండ శంకర్, కొత్త మోహన్, తటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కల్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, నక్క జీవన్, పులి రాము, గుండా మధు, మన్సూర్, నేహాల్, చాంద్ పాషా, రఘువీర్, గోపి, మహిపాల్ పాల్గొన్నారు.

## తెలంగాణలో మానవహక్కుల కమీషన్, ఆర్టీఐ కమీషన్, ఎస్సీ కమీషన్‌లను వెంటనే నియమించాలి

**వరంగల్ మార్చి 25 (ప్రజామంటలు):** ప్రజా సమస్యలపై సుమోటోగా స్పందించి వాటి పరిష్కారానికి చట్టబద్ధంగా పోరాటం చేస్తామని జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్ హెచ్ఆర్ సి) స్వచ్చంద సంస్థ జాతీయ అధ్యక్షులు సంపత్ కుమార్ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బూర రమేష్ అధ్యక్షతన శనివారం వరంగల్ లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు సంపత్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు తదితరులు హాజరయ్యారు. నేడు మన భారత దేశంలో హక్కుల సంఘాల పేరుతో ఫేక్ సంస్థలు అనేకంగా పుట్టుకొస్తున్నాయని, వాటి పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారత ప్రభుత్వంచే ఆమోదించబడినవే నిజమైన సంస్థలు అని అన్నారు. ఎవరికైనా అనుమానం కలిగినచో ఫేక్ సంస్థలను గుర్తించడానికి వెబ్ సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. లేదా హెల్ప్ లైన్ నంబర్ 9059004380 ను సంప్రదించగలరని తెలిపారు. వారి సంస్థ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన విషయాలను ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకొని అట్టి కేసులను సుమోటోగా తీసుకొని పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. హక్కుల ఉల్లంఘననే కాకుండా సామాజిక కార్యక్రమాలు అనగా అనాధ ఆశ్రమాలలో "అమ్మ ముద్ద" కార్యక్రమం, మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు,



విపత్తులు జరిగిన సమయాలలో ప్రజలకు సహాయ సహకారాలు సంస్థ ద్వారా అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ సంస్థలైన మానవ హక్కుల కమీషన్, సమాచార హక్కు చట్టం కమీషన్, ఎస్సీ కమీషన్ ల ఛైర్మన్, కమిటీ సభ్యుల పదవీకాలాలు పూర్తయి పదవీ విరమణ పొంది నెలలు గడుస్తున్నా నేటికీ నియామకాలు చేపట్టకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే మానవ హక్కుల కమీషన్, సమాచార హక్కు కమీషన్, ఎస్సీ కమీషన్ లను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధులు ఆసిఫ్ ఖాన్, డోలి శ్రీకాంత్, నక్క గంగారాం, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## బాల్దె సిద్దిలింగంను సన్మానించిన కురుమ యువజన సంఘము

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కురుమ బిడ్డ సిద్దిలింగం నియామకం కావడంతో స్థానిక వడ్లకొండ కురుమ యువజన సంఘం యువకులు, అధ్యక్షుడు మోటే రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురుమ యువజన సంఘం అధ్యక్షుడు మోటే రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కురుమల పాత్ర మరువలేనిది అని,తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసి,జైలు జీవితం గడిపిన ఉద్యమ దివిటి సిద్దిలింగం కు తగిన గౌరవం దక్కింది అని కొనియాడారు. కురుమలు నీతి నిజాయితీకి మారు పేరు అని,మాట అంటే తప్పారని కొనియాడారు. కురుమలు ఇప్పుడు ఇప్పుడే రాజకీయంగా ఎదుగుతున్నారు అని, సిద్దిలింగం మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి కురుమ ల అబివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిద్దిలింగం కురుమ యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ యువజన సంఘం ఉపాధ్యక్షులు బోడ సత్తయ్య, కర్రే రమేష్, గౌరవ అధ్యక్షుడు గోరిగే రమేష్,



సహాయ కార్యదర్శి కాసర్ల అశోక్, సలహా సభ్యులు గొరిగె మహేష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు గుత్తి కుశాకర్, మోటే సత్యం, రాచకొండ ఏళ్లేష్, కేమిడి రవి, జూకంటి చిన్నం శివ, జూకంటి మల్లేష్ పాల్గొన్నారు.

## సామాజిక సమస్యలపై ప్రాజెక్టు మోడల్స్ డిస్ప్లే

**వరంగల్ మార్చి 25 (ప్రజామంటలు):** వరంగల్ లోని మణిద్వీప గార్డెన్స్ లో ఎస్సిఆర్టి తెలంగాణ విద్యాశాఖ,కోవా సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సామాజిక సమస్యల పైన రకరకాల ప్రాజెక్టులు మోడల్స్ డిస్ప్లే శనివారం చేశారు. వరంగల్ జిల్లాకు చెందిన 26 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్నాయి. రిబ్బన్ కట్టేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పోటీలో సోషల్ మీడియా ఫేక్ న్యూస్ విభాగంలో వందన హైస్కూల్ వరంగల్ ప్రథమ బహుమతి, ప్లాస్టిక్ విభాగంలో శివనగర్ హైస్కూల్, బడ్జెట్ విభాగంలో గౌట్ హైస్కూల్ కాశిబుగ్గ నరేంద్ర నగర్ హైస్కూల్, వరంగల్, పబ్లిక్ సర్వీస్ విభాగంలో ప్రగతి హైస్కూల్, వరంగల్, కేరాఫ్ ఎల్డర్స్ విభాగంలో బీసీ హైస్కూల్ ఉరుసు వరంగల్ బహుమతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కోవా డైరెక్టర్ మాజర్ హుస్సేన్, సామాజిక కార్యకర్త అనిత రెడ్డి, కోవా బోర్డ్ మెంబర్ రవూఫ్, వరంగల్ డిస్ట్రిక్ట్ కోవా ప్రోగ్రాం ఆఫీసర్




రహత్ ఎంఎ, రిసోర్స్ పర్సన్స్ కిరణ్, సతీష్ చంద్ర, వాలంటర్స్ రంజిత్, అశోక్, వంశీ, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో

## ఉచిత మెగా మెడికల్ క్యాంపు

**662 మందికి ఫ్రీ మెడికల్ చెకప్, మందులు**

**సికింద్రాబాద్ మార్చి 25 (ప్రజామంటలు):** కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీ.ఎస్.ఆర్ ) సహాకారంతో శనివారం నిజాంపేట ప్రగతినగర్ లోని రాజీవ్ గృహకల్ప ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో ఉచిత మెగా మెడికల్



క్యాంపును నిర్వహించినట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 నుంచి మద్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన ఈ మెడికల్ క్యాంపును సందర్శించిన 662 మందికి మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్ వైద్యులు ఆర్.బీ.ఎస్, హెచ్.జీ, బీపీ, ఫిజియోథెరపీ, ఈసీజీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందచేశారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను కూడ అందచేసిన జనహిత సేవా ట్రస్ట్, కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సంస్థలకు స్థానిక కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## దళితుల భూ పోరాట ర్యాలీ

**సైదాపూర్ మార్చి 25 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలోని గోడిశాల గ్రామంలో శనివారం భూ పోరాట ర్యాలీ నిర్వహించడం జరిగింది. సిపిఐ జిల్లా



కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు మాట్లాడుతూ పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వ భూముల్లో పేదలతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో జెండాలు పాతడం జరిగిందని, వంద మందికి పైగా లబ్ధిదారులు ఉన్నారని పేర్కొన్నారు. ర్యాలీలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి, మండల నాయకులు జడల రాజేశం, ఓజ్జా కొమురయ్య, లబ్ధిదారులు మిడిదొడ్డి కిరణ్ మిడిదొడ్డి భాగ్య, వేల్పుల ఎల్లేష్, మేకల కిషోర్, పర్ణానంది సంజీవ్ చల్లూరి సంపత్, రాసపల్లి బిక్షపతి కెన్సరపు మహేష్, చిట్యాల ఎల్లేష్, వందమంది పైగా దళితులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి ఆరేళ్ళ బాలుడు మృతి

**రాయికల్ మార్చి 25 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలోని 8వ వార్డుకు చెందిన పళ్ళికొండ రాజు పూజిత ల కుమారుడు అవినాష్ (06) గత రెండు రోజుల క్రితం జ్వరం రావడంతో పట్టణంలోని శ్రీ అపోలో ఆసుపత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లగా ఆసుపత్రి వైద్యులు ఏలాంటి పరీక్షలు చేయకుండానే చికిత్స అందిచడంతోనే అప్పటి వరకు నడుస్తూ, ఆడుకుంటున్న బాబు ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళ్ళాడని ఉన్నత వైద్యం కోసం హైదరాబాద్ వరకు తీసుకెళ్ళినప్పటికీ బాబు ప్రాణాలు దక్కలేవని మోతాదుకు మించిన ఇంజక్షన్ ఇవ్వడంతోనే బాబు అపస్మారక స్థితిలోకి వెళ్ళాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కుంటున్న ఆసుపత్రి పై అధికారులు తగు విచారణ జరిపి ఇక మీదట ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



## గోపాలస్వామి మరణం, పరామర్శ

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** ఒక ఉత్తమ ఉపాధ్యాయుడిగా, పది మందికి ఆదర్శంగా ఉన్న గోపాలస్వామి రోడ్ ప్రమాదంలో మరణించడం



విచారకరమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మరణించిన గోపాల స్వామి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారితో టిఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, ఆకుల శ్రీనివాస రావు, లింగాల ఘనపూర్ ఎం.ఇ.ఒ, ఎ.చంద్రా రెడ్డి ,మండల నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, ఖదీర్, బుర్ర రమేష్, కృష్ణ , విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనక దుర్గా ఆలయంలో మహిళల కుంకుమార్చన

**సికింద్రాబాద్ మార్చి 25 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్ లోని శ్రీకనక దుర్గా అమ్మవారి ఆలయంలో ఈనెల 22 నుంచి ప్రారంభమైన వసంత పాంచరాత్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం మహిళలు అమ్మవారి సన్నిధానంలో సామూహిక



లలితా సహస్రనామ పారాయణ పూర్వక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామి వారికి అభిషేకం, శ్రీ కనక దుర్గా అమ్మవారికి అలంకరణ నిత్యపూజ, సహస్రనామార్చన పూజలను ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు సాయి శర్మ, శ్రీనివాసశర్మ, రాంబాబు శర్మ లతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఆదివారం ముగింపు రోజున అమ్మవారి సన్నిధానంలో చండీ హెూమం నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ కె. ధరణీధర్ తెలిపారు.

## 18వ రోజుకు చేరుకున్న మాదిగల సంగ్రామ యాత్ర

### తార్నాక డివిజన్‌లో కొనసాగిన పాదయాత్ర

**సికింద్రాబాద్ మార్చి 25 (ప్రజామంటలు):** ఏబీసీడీ ఎస్సీ వర్గీకరణ కు పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమార్పీఎస్, ఎం.ఎస్.పీ ఆధ్వర్యంలో చేస్తున్న మాదిగల సంగ్రామ పాదయాత్ర శనివారం 18వ రోజు సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ కు చేరుకుంది. ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంట్ సెషన్స్ లోనే చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుతో ఏప్రిల్ 3న రాష్ట్ర బీజేపీ కార్యాలయం ఎదుట వేలాది మంది మాదిగలతో



మహాధర్నా , ఈనెల 31న కలెక్టర్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకుడు డప్పు మల్లికార్జున్ పేర్కొన్నారు. ఈనెల 5న అంబర్ పేట నియోజకవర్గం నుంచి ప్రారంభమైన మాదిగ సంగ్రామ పాదయాత్ర శనివారం తార్నాక డివిజన్ లోని చింతబావి బస్తీ, ఇసుక బావి నగర్, చంద్రబాబు నగర్, ఆర్యనగర్, శాంతినగర్ బస్తీల్లో విజయవంతంగా సాగిందని, ఈసందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచినట్లు తెలిపారు. వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేస్తామని హామినిచ్చి, మాదిగల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతలు ఇప్పుడు 9 ఏండ్లు గడిచినా ఇంకా బిల్లు ఊసే తీయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇందుకు తగిన మూల్యం బీజేపీ చెల్లించుకోకతప్పదని డప్పు మల్లికార్జున్ హెచ్చరించారు. పాదయాత్రలో ఎం.ఎస్.పీ జాతీయ నాయకులు తిప్పరపు లక్ష్మన్, నాయకులు గంధమాల రాజలింగం, ఇరుగు జగదీశ్, బలరాం, శివకుమార్, యాదయ్య, గజ్జల రాజశేఖర్, బాలకృష్ణ, తరుణ్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు) :** జగిత్యాల పట్టణంలో తీన్ ఖని నుండి జామా మజీద్ వరకు 77 లక్షలతో బి టి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే జగిత్యాల పట్టణం అభివృద్ధి జరిగిందని, 4 కోట్ల 20 లక్షలతో సమీకృత మార్కెట్ నిర్మాణం జరుగుతుంది. 17 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేశామని త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. జగిత్యాల నడి బొడ్డున మెడికల్



కాలేజీ ఏర్పాటు చేసుకుని, చుట్టూ ప్రధాన రహదారుల కోసం కెనాల్ పైన మరియు చుట్టూ 10 కోట్ల నిధులు సైతం మంజూరు అయ్యాయని పనులు ప్రారంభించుకున్నమని అన్నారు. ఆలయాలు, చర్చి, మసీద్ ల కమ్యూనిటీ హాల్ లకు, అన్ని కుల సంఘం భవనాలు నిర్మాణానికి నిదులు మంజూరు చేశామని అన్నారు. పట్టణానికి ప్రతి ఏటా ఆసరా పెన్షన్ ల రూపెనా 45 కోట్లు వస్తున్నాయి అని గుర్తు చేశారు. విద్య, వైద్యం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగింది అని అన్నారు. తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత జగిత్యాల పట్టణ అభివృద్ధి,నిధుల కేటాయింపు పై చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ డాక్టర్ నరేష్, స్థానిక కౌన్సిలర్లు పంబాల రాంకుమార్, మేక పద్మావతి పవన్, ఫర్దోస్ తరున్నం, దుర్గయ్య, ఫర్వీన్ సుల్తానా, పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఎంఐఎం అధ్యక్షులు నదీమ్ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో కాంగ్రెస్ ధర్నా రాస్తారోకో

### మోడీ, అమిత్ షాల దిష్టి బొమ్మలు దహనం

**హుజురాబాద్ మార్చి 25 (ప్రజామంటలు):** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పై ప్రభుత్వం అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం హుజూరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రధాని మోడీ హెూం మంత్రి అమిత్ షా ల దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన యాత్ర వల్ల



కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో అభిమానం పెరిగిందని అన్నారు దీనిని జీర్ణించుకోలేని బిజెపి పార్టీ రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలు చేపట్టాలని ప్రయత్నించిందని అన్నారు కోర్టు తీర్పు నెపంతో పార్లమెంటు నుండి రాహుల్ గాంధీని నిబంధనలకు విరుద్ధంగా పంపించి వేశారని అన్నారు. ప్రధాని మోడీ సెంటిమెంటును రెచ్చగొట్టి ఓట్లు పొందాలనుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార సీనియర్ నాయకులు కసుబోజు వెంకన్న, ఇమ్మడి దయాకర్, తునికి రవి, మైనారిటీ నాయకులు సాహెబ్ హుస్సేన్, మిడిదొడ్డి శ్రీనివాస్, ఎండీ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భగవద్గీత పట్టణ శిక్షణ తరగతులు

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని గీతా భవన్ లో గత ఎనిమిది రోజులుగా మెట్పల్లి పట్టణానికి చెందిన గీత సత్సంగ్ అధ్యక్షులు చీలమంతుల చత్రపతి వారు భగవద్గీత పట్టణ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులలో విశేష సంఖ్యలో మహిళలు పట్టణంలోని ప్రముఖులు పాల్గొని భగవద్గీత పటిస్తున్నారు. భగవద్గీత పటణ శిక్షణ తరగతులను ప్రతిరోజు ఉదయం 7 గంటల 30 నిమిషాల నుండి 9 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తు న్నారు. భగవద్గీత లోని సంస్కృత శ్లోకాలను విడదీసి



ఉచ్చారణ దోషాలు లేకుండా ఎలా చదవాలో చక్కగా విషదీ కరిస్తున్నారు. ఈరోజు 8వ రోజు దైవాసుర సంపద్ విభాగ యోగము లోని ఘట్టాలను వివరిస్తూ భోగాల ను అనుభవించేవారు రోగాల పాలు కాక తప్పదని, కష్టాలకు లోను కావడం తప్పదని అసుర సంపద పనికిరాదని అది దహించి వేస్తుంది అని,అసూయ ఉన్నవాడు సుఖపడడు ఇతరులను సుఖపడనివ్వడు ,అసుర సంపత్తి కలిగిన వాడికి దైవ కృప లభించదు. కామం ,క్రోధం, లోబం అసుర లక్షణాలని నరకానికి ద్వారాలని శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన విషయాలను ఛత్రపతి చక్కగా భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని సత్సంగాల సభ్యులు మాతలు భక్తులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపైన అనర్హత వేటు

● ప్రజాస్వామ్యం పై మోదీ కుట్ర

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఏఐసిసి మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసినందుకు నిరసనగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను శనివారం జనగామ రైల్వే స్టేషన్ వద్ద దగ్నం చేశారు. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజీ, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, జనగామ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, కిసాన్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, వడ్లకొండ పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షులు జక్కుల వేణుమాధవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కీసర దిలీప్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో నేడు చీకటి రోజు అని, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసి తొలగించడం భారతదేశ చరిత్రలో నిన్న చీకటి రోజుఅని అన్నారు. నల్ల జెండాలతో నిరసన తెలిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం పోరాటం చేయాలని బిజెపి ప్రభుత్వాన్ని అవలంబిస్తున్న నియంత పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్నం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారి పార్లమెంట్ సభ్యత్వాన్ని కుట్రపూరితంగా రద్దు చేయడం అప్రజాస్వామికమని, దేశంలో నరేంద్ర మోడీ నియంతృత్వ విధానాన్ని అంతం చేయాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని, ప్రజాస్వామ్య దేశంలో ఈరోజు చీకటి రోజుగా అభివర్ణిస్తూ రాహుల్ గాంధీ మీద తీసుకొన్న నిర్ణయని దేశం మొత్తం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశ ఐక్యత - ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టడం, అదానీ , మోడీ చీకటి స్నేహం పై నిలదీయడం, అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం ప్రధాని మోడీకి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయని, నిన్న రాహుల్ గాంధీ మీద వచ్చిన తీర్పుపై హైకోర్ట్ లో అప్పీల్ చేసుకొనేందుకు నెలరోజులు గడువు ఇచ్చినా కూడా న్యాయవ్యవస్థ ఆదేశాలు గౌరవించకుండా నేడు చట్టవిరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ బీజేపీ తీసుకొన్న నిర్ణయాన్ని



తప్పుబట్టారు. లోక్ సభలో ఒక ఎంపీని అనర్హత వేటు వేయాలంటే, రాష్ట్రపతి మరియు ఎన్నికల కమిషనర్ తో సంప్రదించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది కానీ ఈ బీజేపీ ప్రభుత్వం. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కో కోఆర్డినేటర్ కర్రె రాజశేఖర్ జనగామ జిల్లా నాయకులు కట్ట కృష్ణ, రంగు రవి, జనగామ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటపెల్లి రాజిరెడ్డి, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి మాజిద్, జనగామ మండల వైస్ ప్రెసిడెంట్ గుజ్జుల మధు, యండి సర్వర్, జనగామ మండల ప్రధాన కార్యదర్శి సలేంద్ర శ్రీనివాస్, పెంబర్తి గ్రామ అధ్యక్షుడు బంద్రు సిద్ధులు, వెంకీర్యాల గ్రామ అధ్యక్షుడు ప్రసాద్, బండారు శ్రీనివాస్, రఘు ఠాగూర్ దేవర సత్తయ్య మైనార్టీ సెల్ నాయకులు జఫర్ షరీఫ్, పిట్టల రాజు, మహేశ్వరం శ్రీనివాస్, పాము నర్సింహరావు, నోముల రాజు, కుర్రెముల రవి కుమార్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యండి ఫయాజ్ సౌడ మహేష్, ఎదునూరి యాదగిరి, యండి ఇస్మాయిల్, నిడికొండ ముత్యాలు, యండి అజం, బత్తిని నిఖిల్, కొండ శ్రీనివాస్, కొండ కిరణ్, పులిగిల్ల శివ యాదవ్, అయ్యప్ప రాజు, బెజడి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులను నొక్కుతున్న బీజేపీ పార్టీ

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయటం అనాగరిక చర్య అని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ అన్నారు.బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన చేస్తున చర్యలను ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ ఎన్నికల సభల్లో ఒకరి మీద ఒకరు అనుకోవటం సర్వసాధారణం, అలాంటి ఒక కేసులో ప్రధాన మంత్రి స్వంత రాష్ట్రం గుజరాత్ సూరత్ లోని జిల్లా కోర్టు 30 రోజుల రిజర్వ్ లో ఉంచి చెప్పిన తీర్పును బూచిగా చూపుతూ పార్లమెంట్ సెక్రెటరీయట్ పై బీజేపీ ఒత్తిడి తెచ్చి హడావుడి గా కేరళ రాష్ట్రంలోని వయనాడ్ నుంచి ఎన్నికైన



పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయటం అనాగరిక చర్య,బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వాలని కూల్చటం,ప్రశ్నించె వారిపై సీబీఐ,ఈడీ ని ప్రయోగించి వాళ్ళ దారికి తెచ్చుకోవడమే పనిగా పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు.ధరల పెరుగుదల పై,దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం పై,ఆదాని , నీరవ్ మోడీ వంటి లక్షల కోట్లు దోచుకున్న మోడీ దోస్తుల గురించి పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నందుకే ఈ చర్యకు ఒడిగట్టారన్నారు .ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావటం ఖాయం అని ఆయన అన్నారు.ఇలాంటి చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు చేయలేదని,మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు బీజేపీ ఎన్ని మాటలు అన్న ప్రజాస్వామ్య బద్దంగా సుపరిపాలన చేసిందని, అధికారం కోసం పాకులాడి ప్రభుత్వాలు కూలగొట్టే తత్వం బీజేపీ ది అని,కళ్ళముందు 2 సార్లు ప్రధానమంత్రి కుర్చీ కనబడుతున్నా, అనుభవానికి పెద్దపీట వేసి డాక్టర్ మన్మోహన్ సింగ్ ని ప్రధాన మంత్రిని చేసిన రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు ను యువజన కాంగ్రెస్ జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ తరపున ఖండిస్తున్నామన్నారు.

## సిర్సపల్లిలో ప్రారంభమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం

**హుజురాబాద్ మార్చి 25 (ప్రజామంటలు):** హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం సిర్సపల్లి గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. కళాశాల ఎన్. ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.హరిప్రసాద్ ఆధ్వర్యంలో కళాశాలలోని 50 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ లతో ఈ ప్రత్యేక శిబిరం ఏర్పాటుచేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.ఇందిరాదేవి అధ్యక్షతన జరిగిన మొదటి రోజుప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యతో పాటు సామాజిక సేవలో పాల్గొని గ్రామానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ పి.హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు వారం రోజుల పాటు ప్రత్యేక శిబిరం సిర్సపల్లి గ్రామంలో నిర్వహించి గ్రామ సేవలో భాగస్వాములమవుతామని అన్నారు. సిర్సపల్లి గ్రామ సర్పంచ్ ఎడ్ల సువర్ణ కార్యక్రమంలో పాల్గొని తమ గ్రామంలో ఏర్పాటుచేసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరానికి తాము పూర్తిగా తనవంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారికి ఆహ్వానం పలుకుతూ అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సిర్సపల్లి గ్రామ నాయకులు ఎడ్ల విజయ్ కుమార్, సిర్సపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానాచార్యులు వెంకటరమణ, కళాశాల పూర్వ ప్రధానాచార్యులు గొడిశాల పరమేశ్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహమూర్తి , ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా. పి. దినకర్, అకడమిక్ కో ఆర్డినేటర్




డా. జి. శ్రీనివాస్, ఉపన్యాసకులు ఎస్. మధు, ఉదయ శ్రీ, చారి, సమ్మయ్య, రాజకుమార్, రమేశ్, స్వప్న, స్వరూప, బోధనేతర సిబ్బంది పాష, రాజ్ కుమార్, రమేష్, శ్రీలత, స్పందన, అకిన్, కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ లు, సిర్సపల్లి గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాలు

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** ఏప్రిల్ 24 న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ( 9 )వివిధ కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన జనగామ జిల్లాలోని (36) గ్రామ లిపంచాయతీలకు అవార్డులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం నాడు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ సిహెచ్ .శివలింగయ్య అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులు అందచేశారు. ఇవ్వాళ మన రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. అందుకే ఏ రంగంలో తీసుకున్నా, మన గ్రామ పంచాయతీలకు అవార్డులు వస్తున్నాయి. ఈ సందర్భంగా దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్స్, ల్యాప్ టాప్స్, ఫోన్ల ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రామిరెడ్డి, జెడ్పీ సీఈఓ, జిల్లా




పంచాయతీ అధికారి, వసంత, జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన సర్పంచులు, కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణం ప్రారంభించిన ఎంపీపీ మాలోత్ లక్ష్మీ- భీలు నాయక్

**అక్కన్నపేట మార్చి 25 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలం కుందన్ వానీపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం ప్రారంభించిన ఎంపీపీ మాలోత్ లక్ష్మీ-భీలు నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ నాయకత్వంలో మండలంలో మండలంలో అన్ని గ్రామాల్లో అన్ని గ్రామాలు మౌలిక వసులతో అభివృద్ధి చెందుతున్నాయి. అభివృద్ధిలో గ్రామాలు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి భూక్యా మంగ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సాంబరాజు, గ్రామ సర్పంచ్ అన్నడి దినేష్ రెడ్డి, ఎంపీటీసీ బానోత్ ప్రమీల, ఉపసర్పంచ్ నరసింహ, గ్రామ మాజీ సర్పంచ్ నిర్మల, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, యుత్



అధ్యక్షులు సంపత్, మాజీ అధ్యక్షులు సంపత్ అక్కన్నపేట, మండల సోషల్ మీడియా కన్వీనర్ మిట్టపల్లి రాజు, నంబయ్య, మొండయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి మండలానికి ఐదు జాతీయ పంచాయతీ అవార్డులు

### ములకనూరు, ముత్తారం, గట్ల నర్సింగాపూర్

**భీమదేవరపల్లి మార్చి 25 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్, ముత్తారం, గట్ల నర్సింగాపూర్ మూడు గ్రామపంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులు దక్కాయి. వాటర్ సఫీషియెంట్ పంచాయతీ విభాగంలో ముత్తారం, హెల్త్ విభాగంలో గట్టనర్సింగాపూర్, చైల్డ్ ఫ్రెండ్లీ, స్వీయ సమృద్ధి, మౌలిక సదుపాయాలు, గుడ్ గవర్నెన్స్ పంచాయతీ



విభాగంలో ముల్కనూర్ ఈ అవార్డులు దక్కించుకున్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నాయి. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా అవార్డులు అందించారు. ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ముత్తారం సర్పంచ్ రేణికుంట్ల శాంతికుమార్, గట్ల నర్సింగాపూర్ సర్పంచ్ ఎర్రబెల్లి చంద్రకళా తిరుపతిరావు. తమ గ్రామ పంచాయతీలకు జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తపరిచారు. వీరికి ప్రశంసా పత్రం, షీల్డ్ అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ%ా%. అధికారుల, పాలకవర్గ సభ్యుల సహకారంతో, అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జడ్పిటిసి వంగ రవీందర్, ముల్కనూర్ పంచాయతీ సెక్రెటరీ పూర్ణచందర్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎంఎల్‌ఏ వొడితల

**చిగురుమామిడి మార్చి 25 (ప్రజామంటలు):** శనివారం నవాబుపేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్రోజు చంద్రయ్య చారి అనారోగ్యంతో మరణించగా వారి దహన సంస్కారాల కొరకు 10,000 రూ. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కు స్థానిక కార్యకర్తలు తెలుపగ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో డబ్బు పంపించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



తెలిపి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుద్దాల ప్రవీణ్,మండలం కో -కోప్షన్ మాగుబుల్ పాష, వార్డు సభ్యులు శ్రీపతి రెడ్డి, దామ సుగుణ -సది,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పిల్లి వేణు, మండల బీసీ సెల్ అధ్యక్షులు హనుమండ్ల సత్యనారాయణ, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు బోయిని మనోజ్, మండల యూత్ ఉపాధ్యక్షులు దూరిశెట్టి రమేష్ చారి, మాజీ ఎంపీటీసీ బరిగల వెంకటేశం, గ్రామ ఉపాధ్యక్షులు కొక్కిస రవి, కార్యదర్శి పోతారువేణి ఆగయ్య, పురుషుల సంఘం అధ్యక్షులు పోతారవేణి రాజయ్య, బోయిని సదయ్య, కంది వేణు, కాషావేణి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రు. 50 వేల నష్ట పరిహారం అందించాలి

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రు. 50వేల పంట నష్టపరిహారం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం జనగామ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఆర్ఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాద గిరి మండల




కార్యదర్శి నరేందర్ పాల్గొని మాట్లాడుతూ అకాల వర్షం, ఈదురుగాలులు జిల్లా రైతులను అతలాకుతలం చేసిందన్నారు. పంట చేతికందే సమయంలో రైతులకు తీరని నష్టాన్ని మిగిలించిందని తెలిపారు. అప్పుసప్పు చేసి పెట్టుబడులు పెట్టిన రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, జిల్లా కలెక్టర్ తక్షణమే జిల్లా వ్యాప్తంగా పంటల పరిశీలనకు ప్రత్యేక టీమ్ ను పంపి పంటల నష్టాన్ని అంచనావేసి జరిగిన పంటల నష్టంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపించాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రు. 50 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పొత్కనూరి ఉపేందర్ మండల కమిటీ సభ్యులు దండబోయిన సికిందర్ కన్నెబోయిన బాలరాజు గట్టయ్య బొట్టు సూరి రామ సొక్కం, రాములు కొమురయ్య కె జగన్ ఎన్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిందూ మతం ముసుగులో మనువాదం అమలు

జనగామ మార్చి 25 (ప్రజామంటలు): హిందూ మతం ముసుగులో మనువాదం అమలు చేయాలని, బీజేపీ పాలనలో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడబోతుందని బిజెపిని గుట్టును ప్రజలకు తెలియజేయడంకోసం సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2023 మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాపితంగా 33 జిల్లాలను కవర్ చేస్తూ మూడు బృందాలు



"జనచైతన్య యాత్ర" పేరుతో బస్సుయాత్ర జరుగుతుందని, ఈ యాత్ర సందర్భంగా జనగామ చౌరస్తాలో 2023 మార్చ్ 27న బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు. శనివారం పార్టీ జనగామలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, చందు నాయక్, బోడ నరేందర్, ఎ. కుమార్, బి వెంకటమల్లయ్య, ధర్మబిక్షం, దడిగె సందీప్,.లింగం,లలిత రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4న వీర హనుమాన్ విజయ యాత్ర

### కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం

**రాయికల్ మార్చి25 (ప్రజా మంటలు):** రాయికల్ పట్టణంలో ఏప్రిల్ 4వ తేదీన భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబోయే వీర హనుమాన్ విజయ యాత్ర యొక్క కరపత్రాల ఆవిష్కరణ ఈరోజు రాయికల్



పట్టణంలోని శివాజీ విగ్రహం దగ్గర విశ్వహిందూ పరిషత్- బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వీర హనుమాన్ విజయ యాత్రలో హిందూ బంధువులు హిందూ యువకులు అదేవిధంగా హనుమాన్ భక్తులు రాయికల్ మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ యొక్క విజయ యాత్రని విజయవంతం చేయవలసిందిగా బజరంగ్దళ్ జిల్లా విద్యార్థి ప్రముఖ్ గాంధారి మనోహర చారి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా గోరక్షణ గంగాధర్, జిల్లా సామాజిక సమరతా తోపారపు రవీందర్, భజరంగ్ దళ్ ప్రకాండ ప్రముఖ్ ఉట్నూరి వినయ్, ఆర్ఎస్ఎస్ రాయికల్ ఖండా వ్యవస్థ ప్రముఖ్ జలెందర్, రాజ్ కుమార్ సామల సతీష్, శేఖర్, ప్రవీణ్, మధు, రవి, ప్రవీణ్ అదే విధంగా హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్ డిపో వద్ద షెడ్డు నిర్మాణంనకు
# ప్రొసీడింగ్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు):** జగిత్యాల ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ వారికి బస్ డిపో వద్ద షెడ్డు నిర్మాణ నిమిత్తం 5 లక్షల ప్రొసీడింగ్ కాపీని ఈరోజు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో



జిల్లా ఆర్టిఏ మెంబర్ సుధాకర్ రావు, ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెటుపల్లిలో సబ్ కోర్టును ప్రారంభించిన
## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**మెటుపల్లి మార్చి 25 (ప్రజామంటలు) :** మెట్పల్లి పట్టణంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ కోర్టును రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ బుయాన్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జుడీష్యల్ అధికారులు, న్యాయవాదులు సిబ్బంది సమన్వ యంతో వ్యవహరించడం వల్ల కేసులు సత్వరంగా పరిష్కారమవు



తాయన్నారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడానికి న్యాయ వ్యవస్థ పని చేస్తుందని పేర్కొన్నారు. కక్షిదారులకు సత్వర న్యాయం చేకూర్చాలంటే న్యాయవాద పాత్ర కీలకమైందన్నారు. లీగల్ సర్వీసెస్ చట్టాలపై పూర్తి అవగాహన కోసం ఎప్పటికప్పుడు రాష్ట్ర జాతీయ స్థాయిలోని న్యాయ కళాశాలలను సందర్శించాలని పేర్కొన్నారు. మెట్పల్లిలో సబ్కోర్టు కావాలనే కోరిక ఎన్నో యేళ్లుగా ఉందని ప్రజలు న్యాయవాదుల కలనెరవేరిందని, సబ్ కోర్టు ఏర్పాటుతో ప్రజలకు మరింత చేరువైందని, కేసుల సత్వర పరిష్కారానికి దోహదం చేస్తుందన్నారు. అంతకు ముందు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హైకోర్టు న్యాయమూర్తికి పుష్పగుచ్చాన్ని అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నవీన్ రావు, జస్టిస్ అనుపమ చక్రవర్తి, జస్టిస్ జువ్వాడి శ్రీదేవి, జస్టిస్ సంతోశ్రెడ్డి, జస్టిస్ పుల్ల కార్తీక్, జగిత్యాల జిల్లా జడ్జి నీలిమ, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, జిల్లా ఎస్పీ భాస్కర్, మెట్పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, బార్ కౌన్సిల్ సభ్యుడు లక్ష్మణ్కుమార్, మెట్పల్లి ఇంచార్జీ ఆర్డీవో వినోద్ కుమార్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# రామ కథా శ్రవణం... ముక్తి దాయకం

### -డాక్టర్ సంగన భట్ల నరసయ్య


### (రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి మార్చ్ 28 (ప్రజా మంటలు) :** శ్రీ సీతా రామ కథా శ్రవణం ముక్తి దాయకమని, లబ్దప్రతిష్టులైన సాహితీ వేత్త, చారిత్రక పరిశోధకులు, సంస్కృతాంధ్ర భాషా పండితులు, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ నాట్య మండలి అధ్యక్షులు, సంగీతజ్ఞులు, పౌరాణిక నాటక నటులు, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ ప్రాచ్య కళాశాల విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగన భట్ల నరసయ్య ఉద్ఘాటించారు. రామ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా క్షేత్రంలో గోదావరీ తీరాన వెలసిన రామాలయంలో, విశ్రాంత ట్రెజరీ అధికారి ఇందవరపు లక్ష్మీ కాంత శర్మ, గుండమ్మ సౌజన్యంతో దేవాలయ వంశ పారంపర్య నిర్వాహకులు అర్చకులు తాదూరి రఘునాథ్ శర్మ ఆద్వర్యంలో శ్రీరామ నవమి వరకు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమ నిర్వహణ సందర్భంగా



నాలుగవ రోజు, డాక్టర్ నరసయ్య ఆధ్యాత్మిక ప్రవచనం గావిస్తూ, రామాయణ విశేషాలను వివరించారు. క్రౌంచ పక్షుల మృతి కళ్ళారా చూసిన మహాకవి వాల్మీకి శోకం శ్లోకంగా, గ్రంథస్థ తొలి కావ్య రచనగా రూపు దిద్దుకున్న నేపథ్యాన్ని వివరించారు. ఉత్తర రామాయ. ఉత్తర రామాయణం వాల్మీకి రాయలేదని ప్రక్షిప్తమని, ఉత్తర రామాయణ రచన అవాల్మీకమని సోదాహరణంగా వివరించారు. మానవ పరిణామ క్రమాన్ని తెలిపే మహా విష్ణువు అవతారాల గురించి వివరించారు. రామో విగ్రహవాన్ ధర్మ అంటూ మానవ ధర్మానికి ప్రతిరూపమైన రాముని గుణ గణాలను ఉదాత్త లక్షణాలను వివరించారు. కార్యక్రమంలో నిర్వహణ బాధ్యులు తాదూరి బాల కిష్టయ్య, బలరాం, బాల చందర్, రఘునాథ్, ఆశ్విత్, కోరిడే శంకర్, గుండయ్య, జీవిత బీమా సంస్థ అధికారి సంగన భట్ల నర్సయ్య, విశ్రాంతులు పానుగంటి నర్సయ్య, బుగ్గారపు నరహరి, మహిళా మండలి సభ్యులు, మహిళలు భాగస్వాములైనారు.

**జగిత్యాల జిల్లా, ఇబ్రహీంపట్నం, జగిత్యాల పట్టణం, చల్లాపూర్ మరియు మల్యాల మండలం లోని కొండగట్టు ప్రాంతం లో జరిగిన పలు దొంగతనం కేసులలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితులను గుర్తించి, దొంగలించబడిన ఆభరణాలను మరియు వాహనాలను అతి తక్కువ కాలం లో స్వాధీనం చేసుకున్న జగిత్యాల జిల్లా పోలీస్ లను ఉన్నతాధికారులు అభినందించారు.**



**గత పది రోజులుగా జగిత్యాల జిల్లా, ఇబ్రహీంపట్నం, జగిత్యాల, మల్లాపూర్ మరియు మల్యాల మండలం లోని కొండగట్టు ప్రాంతం లో జరిగిన పలు దోపిడి కేసులు, వైన్ షాప్ లో జరిగిన దొంగతనం కేసులలో మరియు వాహనాల చోరీ కి సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్ లలోని పలు కేసులు నమోదు కాగా, జిల్లా పోలీస్ లు వీటిని సవాలు గా తీసుకొని 10 బృందాలుగా ఏర్పడే సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితులను గుర్తించి గాలింపు చర్యలు చేపట్టి అతి ఎక్కువ కాలం లో నిందితులను అరెస్ట్ చేశారు.**

## హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ
# కలెక్టరేట్ ఎదుట కార్మికుల ధర్నా

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** హమాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు హమాలి యూనియన్ నేతలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల మంది అమాలి కార్మికులు ఉన్నారని వారి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా మడిపడ్డారు. తెలంగాణ వస్తే అమెరికా కార్మికుల బతుకులు మారుతాయని బాధలు తీరుతాయని హమాలి కార్మికులు ఆశించినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి హమాలి కార్మికుల ఎదురుచూస్తున్న వెల్ఫేర్ బోర్డు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు 55 సంవత్సరాలు దాటిన అమాలి కార్మికులకు నెలకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా హమాలి కార్మికులు ధర్నా చేపడుతున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హమాలి కార్మికుల వద్దకు వచ్చి హమాలి కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి శాసనమండలిలో సైతం కార్మికుల గురించి చర్చ చేస్తానని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి హమాలి యూనియన్ సిఐటియు నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆలమాల వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు జిల్లా అధ్యక్షులు అపరాధపు రాజు సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ సిఐటియు ఆల్




అమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిట్యాల సోమన్న అన్నెబోయిన రాజు పొదల నాగరాజు బైరగోని బాలరాజ్ కదారి ఆంజనేయులు కొత్తపెల్లి స్వరూప మద్దూరియాదగిరి అంబటి సోమయ్య కనకయ్య నసీబ్ రాజిరెడ్డి నరసయ్య మైపాల్ దరిదపల్లి రాజు సోమయ్య వివిధ మండలాల చెందిన హమాలి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**సైదాపూర్ మార్చి 25 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలో గోడిశాల గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ.... భారత రాష్ట్ర సమితి పార్టీకి కార్యకర్తలే శ్రీరామ రక్ష అని ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపి మరింత చైతన్య పరిచేందుకు పార్టీ అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు హ్యాట్రిక్ విజయం. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకం కావాలి అని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాకముందు వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా కేసీఆర్ కిట్, కేజీ నుండి పీజీ ఉచిత విద్య పల్లె ప్రగతి పట్టణ ప్రగతి లాంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జి.వి రామకృష్ణ రావు కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా గ్రంథాలయం చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వొడితల ఇంద్రనీల్, బీఆర్ఎస్ పార్టీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి



రాజేశ్వర్ రెడ్డి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద శ్రీనివాస్ కార్యదర్శి రాములు గొడిశాల గ్రామ స్థానిక సర్పంచ్ చింతలత కుమారస్వామి, ఎంపిటిసి గాజర్ల భాగ్య ఓదెలు, సింగిల్ ఉన్ విండో చైర్మన్లు తిరుపతిరెడ్డి, వెంకట్రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యమునికి భరణీ నక్షత్ర విశేష పూజలు

రామ కిష్టయ్య సంగన భట్ల...


**ధర్మపురి మార్చి 25 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో శని వారం భరణీ నక్షత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడి యమ ధర్మరాజు మందిరం, విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతావని లోనే అరుదుగా, అపు రూపంగా, క్షేత్రంలో వెలసిన "యమ ధర్మరాజును దర్శిస్తే", "యమపురి" ఉండబోదని ప్రతీతి. ధర్మపురిలో దక్షిణ వాహినిగా ఉన్న గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరిస్తే నరసింహుని దర్శిస్తే, నరక బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. యమ ధర్మరాజును దర్శించే భక్తుల సంఖ్య, నానాటికీ అధికమవుతున్నది. ఇటీవల సంభవి స్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అథర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్తం" ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే భరణి నక్షత్రం, చతుర్దశి తదితర ప్రత్యేక దినాల సంధర్భంగా, అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్తం, జ్వర హర స్తోత్ర పఠనాలు, రోగ నివారణ సూక్తాలు పూజలు, యమాష్ట కాది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శనివారం యమ ధర్మరాజుకు విశేష అర్చనలు, పూజాదులు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రమైన ధర్మపురిలోని, సమస్త భారతావని లోనే అపురూపంగా వెలసిన, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో శోభకృత్ నామ సంవత్సరంలో తొలిసారి చైత్ర మాసంలో వచ్చిన భరణీ నక్షత్రంతో కూడిన సందర్భంగా మహా సంకల్ప యుక్త అభిషేకం, ఆయుష్య సూక్తం, యమసూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్త పఠనాది ప్రత్యేక పూజాది కాలను, అనంతరం జ్వరహర స్తోత్రము రోగ నివారణ సూక్తములచే పంచామృత



అభిషేక యమాష్టక పఠనం, హారతి మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. దేవస్థానం ఏసీఈఓ సంకటాల శ్రీనివాస్ దర్శకత్వంలో సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పర్యవేక్షణలో దేవస్థాన పండితులు వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ , సంతోష్ శర్మ ముత్యాల శర్మ, అర్చకులు వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్, ప్రదీప్ కుమార్, బొజ్జ రాజగోపాల్, నేరెళ్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అకాల మృత్యు బాధరాహిత్యానికి, దీర్ఘ ఆయువుకై ప్రత్యేకంగా గోత్ర నామములతో ఆయుష్య సూక్త యుక్త పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, దేవస్థాన పునరుద్ధరణ కమిటీ మాజీ సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా. సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపిన సెర్ప్ ఉద్యోగులు

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు పే స్కేలు ప్రకటించినందన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సెర్ప్ ఉద్యోగులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తు అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని, ఉద్యోగులకు వేతనాలు పెంచి వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని, అలాగే గ్రామీణాభివృద్ధి శాఖ లో గత 20 సంవత్సరాలుగా సెర్ప్ ఉద్యోగులు మహిళ సంఘాల అభివృద్ధి కోసం విధులు నిర్వహిస్తున్నారని బాగంగా ప్రభుత్వ%శీ% వీరి సేవలు గుర్తించి పేస్కెలు ఇవ్వడం జరిగిందని, అలాగే ఇతర శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మెప్మా ఉద్యోగులకు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగులకు కూడా వర్తింప జేసేలా కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా సెర్ప్ ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సెర్ప్ సిబ్బంది ఎమ్మెల్యే ని పూల బొకే, శాలువా తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎంపిపి పాలేపు రాజేంద్రప్రసాద్, అర్బన్ జెడ్పి టిసి సంగెపు.మహేష్,రైతు బందు సమితి మండల అధ్యక్షుడు నక్క రవిందర్ రెడ్డి, రాయికల్ మండల ఎంపిపి సంధ్యారాణి సురేందర్, జెడ్పి టిసి అశ్విని జాదవ్, ఎంపిటిసి ల ఫోరమ్ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు కొల్ముల రమణ, సర్పంచ్ లు బి. నారాయణ, లక్ష్మన్ రావు,



ఎంపీటీసీ మల్లారెడ్డి, నాయకులు వెంకటేష్, సెర్ప్ ఎపియం లు వోదెల గంగాధర్, శ్రీనివాస, చక్రవర్తి, టి. రాజయ్య, రవ్వ చంద్రకళ, అందే శ్రీనివాస్, షేక్ అహ్మద్ హుస్సేన్, సిసిలు సత్యం, రవిందర్, గంగారాం, సాగర్, మరియా, గంగమని, కమల కుమారి, స్వరూప, సురేష్, గంగారాం, సంతోష్ ఇంకా పలువురు గ్రామ సర్పంచ్ లు, ఎంపిటిసి లు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేముల ప్రభాకర్‌కు
## తెలుగు విశ్వ విద్యాలయం వారి 'కీర్తి పురస్కారం'

**హైదరాబాద్ మార్చ్ 28 (ప్రజా మంటలు) :** ప్రముఖ కవి రచయిత, విశ్రాంత సహకార జాయింట్ రిజిస్ట్రార్ వేముల ప్రభాకర్ కు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం నవలా రచనకు వారు చేసిన కృషికి గుర్తింపుగా 'కీర్తి పురస్కారం 'ప్రకటించింది. ఇప్పటి వరకు మూడు నవలలు,ఒక కథా సంపుటి, ఆరు కవితా సంపుటులు, స్వీయ రచనలతో పాటు రెండు సాహితీ గ్రంధాలు ఒక మాస పత్రిక (సహకార సమాచారం ) వారి సంపాదకత్వంలో వెలువడ్డాయి. వీరి సోదరుడు కీ.శే. వేముల పెరుమాళ్ళు సంకలనం చేసిన ప్రసిద్ధ గ్రంధం 'తెలంగాణ జాతీయాలు' రెండు ఎడిషన్ ల ప్రచురణలో కూడా వీరి కృషి



ఉంది. రాయికల్ గ్రామానికి చెందిన వాగ్గేయకారుడు కైరం భూమదాసు (1875-1950) జీవితం, రచనలు ఆధారంగా వీరు రచించిన నవ'వరకవి భూమాగౌడు ' ప్రముఖ సామాజిక తత్వవేత్త బి ఎస్ ఆర్ 50 వ సాహితీ ఉత్సవాల సందర్భంగా 2017 లో జరిగిన పోటీల్లో ఉత్తమ నవలగా ఎంపికైంది. ఆచార్య రావికంటి వసునందన్ సప్తతి మహోత్సవాల్లో(2019) కూడా దీనికి పురస్కారం లభించింది. వేముల ప్రభాకర్ రచించిన 'స్వర్ణయాగం' కవిత్వం డాక్టర్ గురుమూర్తి పెండాకూరుచే 'హొన్న హవన'గా కన్నడంలోకి అనువదించబడింది. వీరు రచించిన మౌనవేదన, భయంకరోనా, చంద్రలోకం కవిత్వం త్వరలోనే వెలువడనున్నాయి. వీరు సంపాదకత్వం వహించి ప్రకటించిన నిజాం కాలంనాటి కవి రచయిత,బహుగ్రంథకర్త 'రాఘవపట్టణం రామసింహకవి (1857-1963) ఆత్మకథ' ప్రస్తుతం ఆవిష్కరణకు సిద్ధంగా ఉంది. గత రెండు సంవత్సరాలుగా సామాజిక మాధ్యమం ద్వారా వెలువడుతున్న వీరి' బహుజన వాణి 'బడుగు బలహీన వర్గాల చరిత్ర సంస్కృతికి అద్దం పడుతుంది. జగిత్యాల జిల్లా రాయికల్ గ్రామ వాస్తవ్యులైన వేముల ప్రభాకర్ గారికి తెలుగు విశ్వ విద్యాలయం వారి 'కీర్తి పురస్కారం 'లభించిన సందర్భంగా వారి సాహితీ మిత్రులు, చిన్ననాటి స్నేహితులు హర్షం ప్రకటించారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యం

### ఐసిడిఎస్ సూపర్వైజర్లు హేమలత, ప్రేమలత

**కోరుట్ల, మార్చి 25 (ప్రజా మంటలు) :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా అంగన్ వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని ఐసిడిఎస్ సూపర్ వైజర్లు కాసుల హేమలత, ఇ. ప్రేమలత అన్నారు. కోరుట్ల పట్టణం లోని రహమత్ పుర -2 అంగన్ వాడి కేంద్రంతో పాటు, పలు కేంద్రాల్లో చిరు ధాన్యాల వల్ల ప్రయోజనం పై అవగాహన కల్పించారు.



సూపర్ వైజర్లు హేమలత, ప్రేమలత లు మాట్లాడుతూ మిల్లెట్స్ లో అధిక పోషక విలువలు ఉంటాయని, మన దైనందిన జీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాధాన్యత మరియు ప్రతి రోజు మిల్లెట్స్ తీసుకొనటం వలన రక్తహీనత, ఐరన్, విటమిన్స్ లోపం ఏర్పడకుండా ఉండి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు చింత అరుణ, వి. ప్రేమలత, అన్నం లక్ష్మీ, శీలం హిమగిరి, సిహెచ్ పుష్పలత, రేంజర్ల రాజమణి, ఏ. లక్ష్మీ, కోడళ్ల రత్న, గంగమణి, జడల రమ, శారద, ఇమ్రాన, రాజేశ్వరి, నీలిమ, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమ
## తీరును పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు


**కోరుట్ల, మార్చి 25 (ప్రజా మంటలు) :** మండలంలోని ఐలాపూర్, ధర్మారం పాఠశాలలను తొలిమెట్టు నిర్వహణ కార్యక్రమం రాష్ట్ర పరిశీలకురాలు కె. శ్రీలత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, తరగతి వారీగా బోధన, వ్యక్తిగతంగా విద్యార్థుల పఠన,




రాత సామర్థ్యాలను, మూల్యాంకనం, గ్రేడ్ల వారీగా విద్యార్థుల పురోగతిపై ప్రత్యక్షంగా విద్యార్థులను పరిశీలన చేశారు. రాష్ట్ర పరిశీలకురాలు కె. శ్రీలత రావు మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అభ్యసనాస్థాయి మెరుగుపడిందని, విద్యార్థులు ధారాళంగా చదువుతూ ప్రగతి సాధిస్తున్నారని ఉపాధ్యాయులు సోపనాల ప్రకారం బోధనాభ్యసన సామాగ్రిని ఉపయోగిస్తూ పాఠ్య ప్రణాళిక బద్ధంగా బోధన చేస్తున్నారని ఇంకా ఒకటవ,రెండవ తరగతులలోని విద్యార్థులు ధ్వని గుర్తింపు ,అక్షర గుర్తింపు అదనపు కృత్యాలు నిర్వహించడానికి కృషి చేయాలని, భాష ,గణిత సామర్థ్యాలపై సంపూర్ణ సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సంధ్య, వి.గంగారెడ్డి, ఎ.వెంకటరమణ, బి.మోహన్, సిఆర్పి జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతరకు ముస్తాబయిన నాగులమ్మ దేవాలయం

**కోరుట్ల, మార్చి 25 (ప్రజా మంటలు) :** ఆదివారం జరిగే నాగులమ్మ జాతర మహోత్సవంనకు నాగులమ్మ దేవాలయం ముస్తబైంది. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు, కోశాధికారి సింగిరెడ్డి నవీన్ రెడ్డి, బోదుకం నాగరాజు



మాట్లాడుతూ,గత ఎన్నో సంవత్సరాల క్రితం స్వయంభూగా వెలసిన అమ్మవారి మహిమ గల క్షేత్రంగా ఈ దేవాలయం విరాజిల్లు తున్నదని తెలిపారు. విశేష పూజా కార్యక్రమంలు ఆలయ అర్చకులు శంకర్ శర్మ, కిషన్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయని, తర్వాత అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సారెడ్డి, కమలాకర్ రెడ్డి,సాగర్, లక్ష్మి నారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com